AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure

aashithanews | akshithatelugudaily
బుధవారం, ఆగస్టు 27, 2025 | సంపుటి : 15 సంచిక : 290 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

# ఐక్యతతో ముందుకు
# మంచి ఫలితాలు

## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## సీఎం రేవంత్, డిప్యూటి భట్టి




**పాట్నా, ఆగస్ట్ 26 :** బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు.

ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా, రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.



పాఠకులు, ప్రకటన కర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు పత్రిక కార్యాలయానికి సెలవు. కావున గురువారం సంచిక వెలువడదు. పునఃదర్శనం శుక్రవారం.

– దాస్. యం
మేనేజింగ్ డైరెక్టర్

# దేశానికే తలమానికం తెలంగాణ

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు



**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి:** దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి మిగతా 2లో..

# స్థానిక ఎన్నికలపై కసరత్తు




ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్

28లోపు ముసాయిదా జాబితా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా మిగతా 2లో..

# ఫలించిన పేదల కల



సాదాబైనామాలకు గ్రీన్ సిగ్నల్.. భూభారతితోనే పరిష్కారం

తొలగిన కోర్టు స్టే- దరఖాస్తులకు త్వరలో మోక్షం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం నాడు తొలగించిందని ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. సాదా బైనామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని కానీ 2020 ఆర్ఓఆర్ చట్టంలో మిగతా 2లో..

# విఘ్నాలు తొలగించి ఐశ్వర్యం ప్రసాదించాలి

రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు.

# మండపాలకు ఉచిత విద్యుత్



సకల విఘ్నాలను తొలగించాలి

రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను వినాయకుడు తొలగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వినాయకుడిని ప్రార్థించారు. పరమ పవిత్రమైన వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనందరం ఇళ్లలో మట్టి వినాయకుడిని పూజిద్దామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మట్టి వినాయకుడిని పూజించడం పర్యావరణంకు మేలు చేయడంతో పాటు అది మన సంస్కృతి అని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి మండపంలోను మట్టి వినాయకులను పెట్టి పూజించి మన సంస్కృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఊరూరా మిగతా 2లో..



# నేడు ఖైరతాబాద్ గణేష్‌కు ప్రాణప్రతిష్ట

ప్రత్యేక ఏర్పాట్లతో పాటు బందోబస్తు

ట్రాఫిక్ మళ్లింపు ప్రకటించిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** గణేశ్ ఉత్సవాల్లో ఖైరతాబాద్ గణేశుడికి ఏటా ఆదరణ పెరుగుతోంది. ప్రతిరోజూ లక్ష నుంచి రెండు లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి వద్దకు వస్తుంటారు. ఇక వారాంతపు రోజుల్కైన శని, ఆదివారాల్లో ఈ సంఖ్య 3 నుంచి 5 లక్షల వరకు ఉంటుంది. ఈసారి ఇంతకు మించి భక్తులు వస్తారనే అంచనాల నేపథ్యంలో ఖైరతాబాద్ గణపతి వద్ద పోలీసులు ఎప్పుడూ లేనంత బందోబస్తును నిర్వహించనున్నారు. ఈ విషయమై సైఫాబాద్ ఏసీపీ ఆర్. సంజయ్‌కుమార్ వివరాలను మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఇక్కడ ఆరుగురు డీఎస్పీలు, 23 మంది ఇన్‌స్పెక్టర్లు, 52 మంది ఎస్ఐలు, 150 మంది కానిస్టేబుళ్లు, 50 మంది మహిళా కానిస్టేబుళ్లు, 22 ప్లటూన్ల మిగతా 2లో..

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

కాళేశ్వరం కమీషన్‌పై చర్చించే అవకాశం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మిగతా 2లో..

# మళ్లీ కాంగ్రెస్ కల్ల

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం

నెరవేరని హామీలు

ఓట్ చోరీ కాంగ్రెస్ దుష్ప్రచారం

ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది

బండి సంజయ్

02



## స్థానిక ఎన్నికలపై కసరత్తు




(మొదటిపేజీ తరువాయి)
తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నాం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు, కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీలో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

## ఫలించిన పేదల కల



(మొదటిపేజీ తరువాయి)
ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు.సాదా బైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు. రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.

## సాగర్‌కు తగ్గిన వరద

### 14 క్రస్ట్ గేట్లతో దిగువకు నీటి విడుదల

### 586 అడుగులకు చేరిన ప్రాజెక్టు నీటిమట్టం



**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :** శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 12 గేట్లు మూసి 14 గేట్లు ఐదు అడుగుల మేర తెలిసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,160,935,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అదేవిధంగా ప్రాజెక్టు నుంచి దిగువకు ఔట్ ఫ్లో,160,935, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం, 590,అడుగులు,ప్రస్తుతం 586.00 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 ,టీఎంసీలు,ప్రస్తుతం నీటి సామర్థ్యం, 300.3200,కలిగి ఉంది,ప్రాజెక్టు 14 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి107,520,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.విడుదల అవుతుండగా, ప్రాజెక్ట్ కుడి కాలువ నుంచి 9387, క్యూసెక్కులు,ఎడమ కాలువ కాల్వ ద్వారా, 8807,క్యూసెక్కులు,ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 32,521వేల క్యూసెక్కులు,ఎస్ ఎల్ బీసీ ద్వారా 2400, క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.

## గవర్నర్లకు విచక్షణాధికారం

### ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

### ఇది సమస్యాత్మక అంశమని సుప్రీం అభిప్రాయం



**న్యూ ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయ పడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్మ 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# దేశానికే తలమానికం తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)
అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేలతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు.

దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.



వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీరపై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అనంతరం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.విద్యపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూలి ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు.

వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటాయించామని అన్నారు. వేములవాడలో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఖైరతాబాద్ గణేష్‌కు ప్రాణప్రతిష్ట

(మొదటిపేజీ తరువాయి)
సిబ్బందిని వినయోగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ తరచుగా డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తాయని, 60 సీసీ కెమెరాల ద్వారా భక్తుల భద్రతను సమీక్షిస్తామని తెలిపారు. అన్ని మార్గాల్లో డోర్ ఫ్రేం, హ్యాండ్ మెటల్ డిటెక్టర్లతో భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు.

ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే దర్శనానికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులు విలువైన ఆభరణాలను, వస్తువులను తీసుకొని రాకూడదని తెలిపారు. ఉత్సవ కమిటీల ప్రతినిధులు అతిథులు, వీఐపీలను సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి మధ్యాహ్నం లోపే వచ్చేలా ఆహ్వానించాలని కోరారు. ఉత్సవ కమిటీ తరపున 100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని తమకు అందించాలని పోలీసులు కోరారు. తమ సిబ్బందికి అదనంగా వారి సేవలను 3 షిఫ్టుల్లో వాడుకుంటామని, మొత్తం 100 మందిని తమకు అప్పగిస్తే వారికి పోలీసు అధికారులు అవసరం మేరకు వినియోగించుకుంటారని ఏసీపీ సంజయ్ కుమార్ తెలిపారు. ఖైరతాబాద్‌లో బుధవారం బడా గణేశ్ కొలువు దీరనున్నాడు. గణనాథుడిని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ చుట్టుపక్కల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు . ఖైరతాబాద్, షాదన్ కాలేజీ, నిరంకారి, ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, మింట్‌కాంపౌండ్, నెక్లస్ రోటరీ వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఎక్కువ అని తెలిపారు. ఈ నేపథ్యంలో పది రోజుల పాటు వాహనాలు దారిమళ్లింపులు ఉంటాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.

# మళ్లీ కాంగ్రెస్ కల్ల

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం

### నెరవేరని హామీలు

### ఓట్ చోరీ కాంగ్రెస్ దుష్ప్రచారం

### ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది

### బండి సంజయ్



**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీపీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు.

## మండపాలకు ఉచిత విద్యుత్

(మొదటిపేజీ తరువాయి)
వెలసిన వినాయక మండపాలను ఈ ఏడాది ప్రజా ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తోంది. వినాయక మండప నిర్వహకులు అందరూ అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలు అన్ని పాటించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



(మొదటిపేజీ తరువాయి)
కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమీషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమీషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

## యూరియా పక్కదారి

### బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రనికి కేటాయించిన యూరియా పక్కదారి పట్టించి కొరత సృష్టించారని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక మార్క్ ఫెడ్ తదితర గోదాములు సందర్శించి, రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారులతో చర్చించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్రం సరిపోను యూరియా కేటాయించిందని ఆయన అన్నారు. యూరియాపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు, బంటు సైదులు, పట్టణ అధ్యక్షుడు టి. హన్మంతరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లమల సీతరాంరెడ్డి, సత్యనారాయణలున్నారు.

# పేదలకు నాణ్యమైన విద్య

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండల కేంద్రంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల అదనపు భవన సముదాయాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు అందులో భాగంగానే గురుకు లాలలో కాస్మొటిక్ ఛార్జీలు, మెస్ చార్జీలు పెంచారన్నారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకొని వస్తున్నారన్నారు. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కూడా ప్రతీ పేద విద్యార్థికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు కూడా తెలిపామన్నారు.

ప్రతీ ఒక్కరికి నాణ్యమైన విద్యలు అందించడమే నిజమైన



అభివృద్ధని అన్నారు. ఒక విద్యార్థి చదువుకొని అభివృద్ధి చెందితే ఒక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతీ విద్యార్థి మంచిగా చదువుకొని మిర్యాలగూడకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో దామరచర్ల జవహర్లాల్, ఎంపిడిఓ కృష్ణమూర్తి, ఎంఇఓ ఎం. బాలాజీనాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.స్కై ల్యాబ్ నాయక్, బెజ్జం సాయి, నాగునాయక్, పొదిల శ్రీనివాస్, డి.రవితేజ, నర్సింహారెడ్డి, గాలం శ్రీనివాస్, కిరణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్



పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. నరసింహారావు అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని సింగరేణి ఆధ్వర్యంలో కిష్టారం ఓసి నందు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం నరసింహారావు సూచనలకు అనుగుణంగా కాలరీస్ మేనేజర్ రామకృష్ణ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కార్మికులకు సింగరేణి కంపెనీ అందజేసిన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుడి విగ్రహాల ద్వారా నీటిని కలుషితం కాకుండా మరియు వాతావరణాన్ని సంరక్షించేందుకు ఎన్విరాన్మెంట్ వారు ఈ మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగింది అన్నారు .మట్టి విగ్రహాల సప్లై చేసినందుకు సింగరేణి సిఎండి బలరాం కు కృతజ్ఞతలతో అందరూ పర్యావరణాన్ని కాపాడటంలో తమ వంతు కృషి చేయాలని ఉద్యోగస్తులందరినీ కోరడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ మేనేజర్ రామకృష్ణ ,అసిస్టెంట్ మేనేజర్ వి బాబు, ఇంజనీర్ మాధవరావు ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ భరణి ,ఏఐటియుసి ప్రతినిధి ఎండి అప్రోచ్, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాస్, టెంపుల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# నవరాత్రి ఉత్సవాలను సజావుగా జరుపుకుందాం

**కమిటీ సభ్యులు రెడ్డిమల్ల వెంకటరెడ్డి రావెళ్ళ కృష్ణారావు**



**కోదాడ అక్షిత ప్రతినిధి**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను సజావుగా జరుపుకోవాలని కమిటీ అధ్యక్ష ఉ పాధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి రావెళ్ల కృష్ణారావు అన్నారు గోపిరెడ్డి నగర్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వారు మాట్లాడారు తొమ్మిది రోజులు జరుపుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు గోపిరెడ్డి నగర్ సభ్యులు సమావేశమై నూతన గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది అన్నారు అధ్యక్షులుగా రెడ్డి మల్ల వెంకటరెడ్డి ని ఉపాధ్యక్షులుగా రావెళ్ల కృష్ణారావు ని ప్రధాన కార్యదర్శిగా బాడిశ రామారావు ని కోశాధికారి అంచూరి వెంక రెడ్డి ని ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ కమిటీతో పాటుగా గౌరవ సలహాదారులుగా మధిర మహానంది రెడ్డి ని వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి ని గడ్డం వెంకట్ రెడ్డి ని కావూరి వెంకటేశ్వరరావు ని పుప్పాల కృష్ణమూర్తి ని మందడపు బాబురావు ని సరదాగండ్ల బాబు ని గౌరవ సలహాదారులుగా ఎన్నుకోవడం జరిగింది ఉన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుగా తేరాల వెంకటేశ్వర్లు సుబ్బారావు కంజుల మోహన్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అమర్ నాయిని కమలాకర్ గాయం బ్రహ్మానంద రెడ్డి పొనగండ్ల నారాయణరెడ్డి తోటపల్లి శ్రీనివాస రెడ్డి పొనగండ్ల రామిరెడ్డి గోలి నాగరాజు పిండిప్రోలు శ్రీనివాస్ చారుగండ్ల రాజశేఖర్ జెట్టి లచ్చిరెడ్డి ఏళ్ల శ్రీనివాసులు నియమించడం జరిగింది అన్నారు

# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సిలో వినాయక చవితి వేడుకలు

**వినాయక చవితి విశిష్టత గురించి విద్యార్ధులకి వివరించిన అధ్యాపకులు..**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



వినాయక చవితి సందర్భంగా కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ బి. బ్లాక్ శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్స లెన్సి లో వినాయకుడు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్ విద్యార్థి విద్యార్థినిలతో వినాయకుడిని తయారు చేయడం, పెయింటింగ్ వేయడం లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి వినాయకుడి విశిష్టతను వివరిస్తూ ముందు పూజలు అందుకునే గణనాదున్ని భక్తి శ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలు తొలగి విజయాలు సాధిస్తారని తెలిపారు, వినాయకుని ప్రతిష్టించుకోవడం తర్వాత నీటిలో లో నిమజ్జనం చేయడం వంటి కార్యక్రమాలను విద్యార్ధులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుధా, అధ్యాపకులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

# పర్యావరణ స్పృహను పెంపొందించిన ఎకో-గణేశ



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**

పర్యావరణ అనుకూల గణేశ విగ్రహ తయారీ కార్యక్రమాన్ని గీతం,హైదరాబాదులోని ఉమెన్ లీడర్స్ ఫోరం(డబ్ల్యూఎల్ఎఫ్) మంగళవారం నిర్వహిం చింది.కృత్రిమ రంగులు లేదా రసాయనాలు లేకుండా సహజ పదార్థాలతో విగ్రహాలను తయారుచేసి తమ పర్యావరణ స్పృహను చాటుకున్నారు.అందుకు అవసరమైన బంక మట్టి,విత్తనాలను విద్యార్థులకు అందజేశారు.సాంప్రదాయ పూజ తరువాత,ఈ విగ్రహాలను నివాస ప్రాంగణాలు లేదా తోటలలో నిమజ్జనం చేసేలా రూపొందించారు.ఈ కాలుష్య రహిత అభ్యాసం,పర్యావరణాన్ని కూడా పెంపొందిస్తుంది. దీనికి సమాంతరంగా,రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కృతి,అన్వేషణ అనే గీతం విద్యార్థి విభాగాలు,పర్యావరణ హిత గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని చేపట్టాయి.రెండు కార్యక్రమాలలో వందేసి మంది చొప్పున విద్యార్థులు పాల్గొని,హరిత సందేశాన్ని మరింత వ్యాప్తి చేశారు.వినూత్న కార్యక్రమాన్ని సందేశాత్మకంగా చేపట్టిన విద్యార్థి బృందాల అధ్యక్షులు,సభ్యులను గీతం ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# నేటి మొక్కలే కోటి ప్రాణుల సంజీవిని

**నాగారం తహశీల్దార్ హరి కిషోర్ శర్మ**



**నాగారం అక్షిత న్యూస్ :-**

నేటి మొక్కలే కోటి జీవరాసుల సంజీవిని అని నాగారం మండలం తహశీల్దార్ హరి కిషోర్ శర్మ అని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామపంచాయతీలోనీ కస్తూరి బాల బాలికల పాఠశాలలో మొక్కలను నాటిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలంతా ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటాలని, ఖాళీ స్థలాలలో కూడా మొక్కలను విరివిరిగా నాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలై పర్యావరణ పరిరక్షణను కాపాడుతాయని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి పౌరుడు ఒక మొక్క అయినా నాటాలని పిలుపునిచ్చారు. చెట్ల వలన గాలి శుద్ధి కాగానే వర్షపాతం పెరుగుతుందని భూగర్భ జలాలు నిల్వవుతాయని తెలిపారు. చెట్లు కార్బన్డ యాక్సైడ్ ను పిలుచుకొని ఆక్సిజన్ విడుదల చేసి ప్రతి ప్రాణికి ప్రాణవాయువు కు ఆధారంగా నిలుస్తాయని అన్నారు. వాతావరణం చల్లబడటం, పక్షులు, జంతువులకు, ఆశ్రయం కలగడం, మట్టి క్షీణత తగ్గడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని , మొక్కలు నాటడం వలన పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాల కోసం పచ్చదనం అందించవచ్చని, మొక్కలు నాటి వాటిని కాపాడే బాధ్యత కూడా మొక్కలు నాటిన ప్రజలే వాటిని కాపాడే బాధ్యత వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.మారయ్య, స్థానిక ఎస్సై ఎం.ఐలయ్య, పాఠశాల ఎస్ఓ షరీన్, పంచాయితీ కార్యదర్శి జలగం అంబేద్కర్, విద్యార్థినీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం

**గ్రామాలలో నెలకొన్న సమస్యల పైన అధికారులు దృష్టి పెట్టాలి..**

**కాంగ్రెస్ పాలనపైన ప్రజలల్లో అసంతృప్తి.**



**డిండి, అక్షిత ప్రతినిధి :**

డిండి మండలంలోని ఆయా గ్రామాలలో పలు సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీనువాస్ కి బిజెపి నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ డిండి మండల అధ్యక్షులు సింకారు సైదాజీ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం పజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిండి మండలంలోని ఆయా గ్రామాలల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని కోరారు.మండల కేంద్రలోని బస్టాండ్ ఆవరణాలో పరిస్థితి దారుణంగా ఉందని అధికారులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బస్టాండ్ ఆవరణలో చినుకు పడితే చిత్తడి అవుతుందని అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన అన్నారు. మండలంలో ప్రధానంగా అనేక సమస్యలు నెలకొన్నాయని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల మాటే మర్చిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని తెలిపారు.భూ భారతి ద్వారా ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కారం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సరైన సమయంలో ఎరువులు అందజేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని వెంటనే వారికి సరిపడా ఎరువులు యూరియా ఇవ్వాలని కోరారు. మండల కేంద్రంలో చట్టపరంగా ఇసుక కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా దేవరకొండ అసంబ్లీ కన్వీనర్ బిక్షపతి నాయక్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మేళ్ల సాయి కుమార్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సాయి గౌడ్, మరియు నాయకులు కూరాకుల రెణయ్య, చిరంజీవి, గణేష్, కిట్టు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలతో వినాయకచవితి జరుపుకుందాం.

**పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేద్దాం.**

**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత న్యూస్.**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలతోనే వినాయకచవితి పండుగను జరుపుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ %-% "కెమికల్స్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించడం వల్ల పర్యావరణ కాలుష్యం తీవ్రమవుతోంది. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించగలుగుతాం. ఇది పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని, మరింత ప్రచారం ద్వారా మట్టి విగ్రహాల వినియోగాన్ని విస్తృతం చేయాలని సూచించారు. కాలుష్యం పెరగడం వలన వాతావరణ సమతుల్యత దెబ్బతిని అనేక ఉపద్రవాలు ఎదురవుతున్నాయని, అందరూ పర్యావరణ హిత చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మూడువేల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నాం. నియోజకవర్గంలో గణేష్ మండపాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలి, విద్యుత్ సౌకర్యం కల్పించాలి. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ శివప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కమిషనర్ సుజాత, అధికారులు అహ్మద్, వీరభద్రాచారి, రంగ ప్రసాద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఎస్కే ఫహీమ్, గెద్దాడు నగేష్, కేశవరావు, యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ, సతీష్ బాబు, నర్సింహా, అజీజ్, నీడల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా

**మాకు న్యాయం చేయండి**

**దళితులు అంటే అంత చిన్న చూపా**

**లారీ డ్రైవర్ నిఅదుపులోకి**

**తీసుకోని పోలీసులు**

**చేవెళ్ల పోలీసు స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు**



**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**

రంగారెడ్డి జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్లు దుర్మరణం చెందారు. పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతుండగా లారీ రూపంలో వచ్చిన మృత్యువు వారిని కబళించింది. ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రవీందర్ (32) తన కుమార్తె కృప (12)ను ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకువెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. కృప చేవెళ్లలోని గురుకుల పాఠశాలలో చదువుతోంది. పాఠశాల ముగిసిన తరువాత తండ్రి తన కుమార్తెను ఇంటికి తీసుకువెళుతుండగా ఈ దుర్ఘటన సంభవించింది. వారు ప్రయాణిస్తున్న మార్గంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదుపు తప్పి కిందపడిన తండ్రీకూతుళ్ల పైనుంచి లారీ దూసుకెళ్లింది. లారీ టైర్ల కింద నలిగిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తండ్రీకూతుళ్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబంలో, స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎంత జరిగిన పట్టించుకొని అధికారాలు, దళితులు అంటే అందుకు అంత చినచూపు అని ప్రశ్నిస్తున కుటుంబ సభ్యులు....ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దేవాదాయ- ధర్మాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వము

**శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము**

అలంపూరు పట్టణము జోగుళాంబ గద్వాల జిల్లా, తెలంగాణ
ఫోన్ నెం:08502-241327

**ఈ- ప్రొక్యూర్‌మెంట్ & సీల్డ్ టెండర్ల ప్రకటన**

లేఖ నెం:6/EO/SJBBSGD/2025 తేది: 26-08-2025

**-:ఈ ప్రోక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన:-**

ఇట్టి దేవస్థానమునకు అవసరమైన కిరాణాసామాగ్రి తేది:01.10.2025 నుండి 30.09.2026 వరకు సరఫరా చేయుటకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నిర్వహించబడును. ఈ టెండరులో పాల్గొనదలచిన వారు https://www.eprocurement.gov.in(or) https://tender.telangana.gov.in వెబ్‌సైట్ చూడగలరు.

**-:సీల్డ్ టెండరు ప్రకటన:-**

ఇందు మూలంగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా ఇట్టి దేవస్థానమునకు సంబంధించి ఈ క్రింది తెలిపిన వివిధ టెండర్లు నిర్వహించబడును.

| క్ర.సం. | టెండరు వివరములు | కాలపరిమితి | షెడ్యూలు ధర రూ. |
|---|---|---|---|
| 1. | పూల మాలలు సరఫరా చేయుటకు & పూల అలంకరణలు చేయుటకు | 2 సం॥లు 01.10.2025 నుండి 30.09.2027 వరకు | 1,000-00 |
| 2. | విద్యుత్ అలంకరణలు చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 3. | టెంట్ హౌస్ & సప్లయర్స్ సామాగ్రి సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 4. | కరపత్రములు, ఫ్లెక్సీలు, టికెట్ బుక్కులు,ఆహ్వాన పత్రికలు క్యాలెండర్స్ మొ॥ప్రింటింగ్ చేయుటకు. | ,, ,, | 1,000-00 |
| 5. | లడ్డు,పులిహోర కవర్లు, మహా ప్రసాదం బాక్సులు, లడ్డు బాక్సులు, క్యారిబ్యాగులు మరియు కుంకుమ ప్యాకింగ్ పౌచులు ప్రింటింగ్ చేసి సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 6. | దేవస్థానము నందు అవుట్ సోర్సింగ్ పై సెక్యూరిటి సిబ్బందిని ఏర్పాటు చేయుటకు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సీల్డ్ కొటేషన్స్ ఆహ్వానించనైనది | ,, ,, | 1,000-00 |
| 7. | దేవస్థానము నందు అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయుటకు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సీల్డ్ కోటేషన్స్ ఆహ్వానించనైనది | ,, ,, | 1,000-00 |
| 8. | ప్రింటెడ్ కండువాలు, చిన్న శాలువాలు, పెద్ద శాలువాలు, పంచలు, జాకెట్ పీసులు మొ॥ సరఫరా చేయుట గురించి | ,, ,, | 1,000-00 |
| 9. | అరటి మట్టలు, మామిడాకులు సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 10. | కూరగాయలు సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 11. | పాలు, పెరుగు సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 12. | సి.సి.కెమెరాల ఏర్పాటు & నిర్వహణ | ,, ,, | 1,000-00 |
| 13. | శ్రీ స్వామి అమ్మవారి ముద్రతో రాగి డాలర్ సరఫరా & కంకణాలు సరఫరా చేయుట గురించి. | ,, ,, | 1,000-00 |
| 14. | ముఖ్యమైన పర్వదినములలో ఫోటోలు & వీడియోలు తీయుటకు | ,, ,, | 1,000-00 |
| 15. | స్టేషనరీ సామాగ్రి సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 16. | విస్తర్లు, దొప్పలు, ప్లాస్టిక్ గ్లాసులు ఇతరములు సప్లయ్ చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 17. | శానిటేషన్ & హౌస్ కిపింగ్ లేబర్ & సామాగ్రి సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |
| 18. | హోమమునకు అవసరమైన కట్టెలు (సమిదలు) సరఫరా చేయుటకు | ,, ,, | 1,000-00 |

ఈ సీల్డ్ టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది:- 01.09.2025 సోమవారము సా॥గం.5-00లలోపు షెడ్యూలు ధర రూ.1,000/-చెల్లించి షెడ్యూల్లు పొందగలరు.
వేదిక: శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము,అలంపూరు గ్రా॥&మం॥ జోగుళాంబ గద్వాల జిల్లా
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ఓపెన్ చేయబడు తేది:08.09.2025 సోమవారము మ॥1-00లకు
సీల్డ్ టెండర్లు నిర్వహించు తేది:08.09.2025 సోమవారము, సమయము మ॥3-00లకు
షరతులు మరియు ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు కానీ (లేదా) సెల్ నెం:9490518885 కానీ, 8500687661ను కానీ సంప్రదించగలరు.

ఛైర్మన్ & ధర్మకర్తల మండలి — కార్యనిర్వహణాధికారి

DIPR R.O. NO: 7155-PP/CL/ADVT/1/2025-2026

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

ప్రకృతి రమణీయతకు ప్రతీక గణపతి. మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధనే. చెరువుల్లోని మట్టిని తవ్వి తెచ్చి వినాయకుడిగా చేసి, అత్యంత భక్తి ప్రవత్తులు, పత్రీ పూలతో పూజలు చేసి చెరువుల్లోనే నిమజ్జనం చేయడం శాస్త్రీయతకు సంకేతం. భారతీయ సాంప్రదాయాలు, పండుగలు అన్నీ కూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువుల్లో వేయడం వెనుక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండుగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి.

## ప్రకృతి ప్రియుడు

# విఘ్నేషుడు

ప్రకృతి రమణీయతకు ప్రతీక గణపతి. మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధనే. చెరువుల్లోని మట్టిని తవ్వి తెచ్చి వినాయకుడిగా చేసి, అత్యంత భక్తి ప్రవత్తులు, పత్రీ పూలతో పూజలు చేసి చెరువుల్లోనే నిమజ్జనం చేయడం శాస్త్రీయతకు సంకేతం. భారతీయ సాంప్రదాయాలు, పండుగలు అన్నీ కూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువుల్లో వేయడం వెనుక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండుగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండుగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది.చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువులోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనుక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉ ఒడడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉ ఒడేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండుగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయోగిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమి చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతో పాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరంలోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉ పయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి.

అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. చరిత్రను తొంగి చూస్తే శివ పురాణంలో వినాయకుడి జననం పార్వతికి స్వయంగా ఒక బిడ్డను తయారు చేయాలనే కోరిక ఫలితంగా జరిగిందని వర్ణించబడింది. దీని కోసం, ఆమె తమిళ మాసం అవని చతుర్థి రోజున మట్టితో ఒక బాలుడిని చేసింది. ఫలితం చాలా అద్భుతంగా ఉండటంతో, దేవతలందరూ ఆ బిడ్డను చూడటానికి వచ్చారు. శని కూడా వచ్చి ఆ బిడ్డను గమనించినప్పుడు, ఆ బాలుడి తల పడిపోయింది. శివుడు వెంటనే తన సైనికులకు ఉత్తరం వైపు తలతో పడుకున్న మొదటి జీవి తల తీసుకురావాలని ఆజ్ఞాపించాడు. ఒక ఏనుగు తలని తీసుకువచ్చి, తల లేని బిడ్డకు అతికించినప్పుడు, అతను ప్రాణం పోసుకున్నాడు. ఆ విధంగా వినాయకుడు పార్వతి చేత సృష్టించబడి, మళ్ళీ శివుడిచే జీవితాన్ని ఇవ్వబడిన స్థితిని అనుభవిస్తాడు. తద్వారా 'మహా' గణపతి లేదా శక్తిమంతుడు అవుతాడు. తల్లిదండ్రులు ఒకరికి మొదటి దేవుళ్ళు అని విశ్వానికి బోధించినందున వినాయకుడు జ్ఞానుడితో కూడా సంబంధం కలిగి ఉంటాడు. రామాయణ రచయితగా, అతను జ్ఞానం యొక్క స్వరూపుడు.ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడుకున్న వారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌ల కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు



కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణ పరిరక్షణ మరోటి ఉ ఒడదు. మట్టి గణపతులతోనే పర్యావరణాన్ని పరిరక్షించగలం... అందుకు అందరూ ఆ దిశలోనే అడుగులు వేసి భావి తరాల భవిష్యత్ కు బాటలు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎర్ర సూర్యుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ చౌరస్తాలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి , సంతాప సభ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఎల్లముల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై నారు. ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎర్రజెండా ముద్దుబిడ్డ,ఎర్ర సూర్యుడు పోరాటాల యోధుడని అభివర్ణించారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ నుండి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల మీద పోరాటాలు చేసి విద్యార్థుల హక్కులను సాధించాడు. ఏఐఎస్ఎఫ్ నుండి మొదలైన వారి ప్రస్థానం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, నల్లగొండ నుండి రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా, గెలిచి ప్రజా సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి వారి హక్కులను సాధించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసినటువంటి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,అధిక ధరలకు వ్యతిరేకంగా, పేదలకు ఇళ్ల స్థలాలను ఇప్పించటంలో, అలాగే దున్నేవానికి భూమి ఉండాలని, ప్రభుత్వాలు అనేక కుంభకోణాలు చేస్తే పార్లమెంట్లో సిపిఐ గా బయట పెట్టి అనేక పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ అని అన్నారు. ప్రతి దేశానికి ఒక జాతీయ జెండా ఉంటుంది కానీ దేశ దేశాలకు పీడుతులకు మాత్రమే ఎర్రజెండానే ముఖ్యమని, సురవరం సుధాకర్ రెడ్డి గొంతెత్తి మాట్లాడితే యుద్ధ శత్రువులు సైతం భయపడే విధంగా ఉండేదని, ఎన్నో కార్మిక ఉ ద్యమాలలోనూ పోరాటాలు అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు. వేదిక మీద ప్రజా సమస్యల గురించి మాట్లాడుతూ ఉంటే శత్రువులు సైతం శ్రద్ధగా వినేవారని అని అన్నారు. వారు లేని లోటు సిపిఐ పార్టీకి కాకుండా వామపక్ష ఉద్యమ నికి అన్ని వర్గాల ప్రజలకు లౌకిక ప్రజాస్వామ్య వాదులకు తీరని నష్టంగా భావిస్తున్నాము. ఈ సంతాప సభలో సామాజిక ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఎస్డి ఫయాజ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాం ప్రభువు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఏక్బాల్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, బీసీ పోరాట హక్కుల సమితి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారు కిరణ్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సట్టు నరసయ్య, బోండ్ల వెంకన్న, కందుకూరి రవి,ఆర్ పురుషోత్తం,జంపాల శీను, నాగుల గాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం

**మునుగోడు పిహెచ్ సీ ఆకస్మిక తనిఖీ**

**మునుగోడు, అక్షిత ప్రతినిధి :**



ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంత పేద ప్రజలే వైద్యం కోసం వస్తారని, వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె మునుగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ అలాగే ఈ డి డి , తదితర ఆమె పరిశీలించారు. సీజనల్ వ్యాధుల తో వచ్చిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధుల రోగుల వివరాలు అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, అలాగే తప్పనిసరిగా ఈ డి డి క్యాలెండర్ ప్రదర్శించాలని, ఏ ఎన్ సి చెకప్ లు రెగ్యులర్ గా నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ తదితరులు ఉన్నారు.

## విద్య-పరిశ్రమ భాగస్వామ్యంతోనే

# నైపుణ్యం సాధ్యం...

**గీతం ఫార్మసీ కార్యక్రమంలో నిపుణులు**

**ఆ సంస్థల మధ్య అంతరం తగ్గాలని సూచన**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:**

భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఫార్మసీ నిపుణులను రూపొందించడంలో విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాలు ఎంతో అవసరమని,వాటి మధ్య అంతరం తగ్గినప్పుడే నైపుణ్యం వెలికి వస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.భారతీయ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్ సీఆర్) సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'ఫార్మకోవిజిలెన్స్(పీవీ)లో ఇటీవలి పరిణామాలు,కెరీర్ అవకాశాలు'అనే అంశంపై మంగళవారం పరిశ్రమ-విద్యా సంస్థల ముఖాముఖి నిర్వహించారు.జాతీయ ఫార్మకాలజీ దినోత్సవ వేడుకలలో భాగంగా,అభివృద్ధి చెందుతున్న ఫార్మకోవిజిలెన్స్ రంగం,దానిలో పెరుగుతున్న కెరీర్ సామర్థ్యాన్ని చర్చించడానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు,పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చింది. సాంకేతిక ఆవిష్కరణలు, నియంత్రణ,నవీకరణలపై





ఫార్మకోవిజిలెన్స్(భారతదేశం) సీనియర్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కందుల ప్రసంగించారు.ఫార్మకోవిజిలెన్స్ లో విశ్వవ్యాప్తంగా ఉన్న విభిన్న కెరీర్ అవకాశాలను ఓవియా మెడ్ సేఫ్ ఎండీ,ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ జె.విజయ్ వెంకట్రామన్ వివరించారు.ఇండియ్ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్ సీఆర్) యొక్క చొరవలను,క్లినికల్ పరిశోధనలో వృత్తిపరమైన అవకాశాలను ఐఎస్ సీఆర్ పీవీ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ బబితా కిరోడియన్ విశదీకరించారు.క్లినికల్ పరిశోధనలో ఉన్న కష్టనష్టాలు, కెరీర్ అవకాశాలను క్లినిసోల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ముజీబుద్దీన్ వివరించారు.తొలుత,గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను ఆహ్వానించి, సత్కరించగా,కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ ప్రియా సింఘా,డాక్టర్ పూజా మిట్టల్ ల వందన సమర్పణతో ముగిసింది. విద్యా సంస్థ,పరిశ్రమ మధ్య వారధిని బలోపేతం చేయడం,ఔషధ భద్రత,ఆరోగ్య సంరక్షణలో తదుపరి తరం నాయకులకు మార్గనిర్దేశనం చేసిన ఈ కార్యక్రమంలో ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ విన్యాస్,డాక్టర్ సతీష్, డాక్టర్ రాకేష్ బారిక్,డాక్టర్ భాస్కర్, బి.ఫార్మసీ,ఎం.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి చేయించుకున్న వారికి అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పది వేలు జరిమాన విధించబడుతుందని అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు.అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను




ఆదేశించారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు.జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు.పోస్టర్లు కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.గర్భిణీ లపై అంగన్వాడీ ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె రాంగోపాల్ రెడ్డి డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్ పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ ఏడి కె శ్రీనివాసరావు డిఎంసి ఎస్డీ సమీన్ జాగృతి ఎన్జిఓ ఎం కుముదిని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్

**కుటుంబాల సంక్షేమానాకి భరోసా.**

**కె. నరసింహ ఐపిఎస్,. జిల్లా యస్.పి.**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రాథోడ్ అకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం యొక్క నగదు చెక్కు ను జిల్లా యస్.పి నరసింహ ఐపిఎస్ గారు ఈరోజు అందజేసినారు.

పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. రమేష్ గారి కుటుంబం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి గారు తెలిపినారు.




ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్ ఐ రామచందర్, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మౌనిక, సిబ్బంది ఉన్నారు.

ఆట Sports
People's voice అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com


# వరుస సెట్లలో జోరు..



## అలవోకగా రెండో రౌండ్‌లో సింధు

న్యూఢిల్లీ: గత ఏడాది నుంచి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న పీవీ సింధు బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో ముందంజ వేసింది. తొలి రౌండ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన తెలుగు తేజం బల్గేరియాకు చెందిన కలోయనా నల్బంతోవాను చిత్తు చేసింది. తొలి సెట్ నుంచి దూకుడుగా ఆడిన సింధు రెండో సెట్‌లో మరింత రెచ్చిపోయింది. 23-21, 21-6తో అలవోకగా గెలుపొంది రెండో రౌండ్‌కు దూసుకెళ్లిందీ ఒలింపిక్ విజేత.

ఇటీవల పలు టోర్నీల్లో మొదటి రౌండ్‌లోనే ఇంటిదారి పడుతున్న సింధు ఈసారి సత్తా చాటింది. పారిస్ వేదికగా జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో కలోయనా నల్బంతోవాను మట్టికరిపించింది. తొలి సెట్‌లో 69వ ర్యాంకర్ అద్భుతంగా ఆడడంతో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. దాంతో, అతికష్టమ్మీద సింధు 23-21తో సెట్ గెలుచుకుంది.

రెండో సెట్‌లో మాత్రం భారత షట్లర్ ధాటికి ప్రత్యర్థి నిలువలేకపోయింది. చెక్కుచెదరని డిఫెన్స్‌తో పాటు బలమైన షాట్లతో విరుచుకుపడిన సింధు 21-6తో సెట్ కైవసం చేసుకుంది. రెండో రౌండ్‌లో ఆమె సలోని సమిర్‌భాయ్ మెహతా(హాంకాంగ్), కరుపతెవన్ లెట్‌షానా(మలేషియా) మ్యాచ్ విజేతతో తలపడనుంది.

## 23 ఏళ్ల తర్వాత భారత్‌లో చెస్ వరల్డ్ కప్

### అక్టోబర్ 30 నుంచి గోవాలో షురూ..!



న్యూఢిల్లీ: ప్రపంచ చదరంగంపై చెరగని ముద్ర వేసిన భారత్‌లో త్వరలోనే అతిపెద్ద క్రీడా సంబురం మొదల్వనుంది. ప్రతిష్ఠాత్మక చెస్ వరల్డ్ కప్ పోటీలకు మనదేశం ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రకృతి రమణీయతకు కేరాఫ్ అయిన గోవా వేదికగా అక్టోబర్ 30 నుంచి ఈ మెగా ఈవెంట్ ప్రారంభం కానుంది. 23 ఏళ్ల తర్వాత భారత్‌కు చెస్ వరల్డ్ కప్ నిర్వహణ హక్కులు దక్కాయి. చివరగా 2002లో మనదేశంలో ఈ వరల్డ్ కప్ జరిగింది. ఆ ఏడాది హైదరాబాద్ వేదికగా సాగిన టోర్నీలో విశ్వనాథన్ ఆనంద్ టైటిల్ గెలుపొందాడు.

ఈ ఏడాది భారత్ వేదికగా జరుగబోయే చెస్ వరల్డ్ పోటీల్లో ప్రపంచ నలుమూలల నుంచి 206 మంది పోటీపడనున్నారు. ఎనిమిది రౌండ్లలో గెలుపొందిన వారు నాకౌట్‌కు అర్హత సాధిస్తారు. అయితే.. ఆనావాయితీ ప్రకారం టాప్ 50లో ఉన్న క్రీడాకారులు నేరుగా రెండో రౌండ్ ఆడుతారు. ప్రతి రౌండ్‌లో రెండు ఫార్మాట్లలో గేమ్ నిర్వహించనున్నారు. స్కోర్లు సమం అయినప్పుడు టై బ్రేకర్స్. విజేతకు రూ.17 కోట్ల ప్రైజ్‌మనీ దక్కనుంది. ఈ వరల్డ్ కప్‌లో అదరగొట్టిన వాళ్లు వచ్చే ఏడాది క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించే అవకాశముంది. సో.. గ్రాండ్‌మాస్టర్లంతా తమ మాస్టర్ గేమ్‌తో చెలరేగిపోయేందుకు సిద్ధమవుతున్నారు. 'భారత్ బలమైన చెస్ దేశంగా ఎదుగుతోంది. ఎందరో ప్రతిభావంతులు.. చదరంగాన్ని అమితంగా ఇష్టపడే అభిమానులు ఇక్కడ ఉన్నారు. ఇది నిజంగా చదరంగం ఆటకు సంబంధించిన పండుగ.

## జతిందర్ సింగ్‌కు కెప్టెన్సీ..

### ఒమన్ స్క్వాడ్‌లో నలుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు



ఒమన్: నిరుడు టీ20 వలర్డ్ కప్‌లో ఆడిన ఒమన్ ఈసారి ఆసియా కప్ పోటీల్లో గొప్ప ప్రదర్శన చేయానుకుంటోంది. తొలిసారి ఈ మెగా టోర్నీకి అర్హత సాధించిన ఈ పసికూన సంచలన విజయాలతో పెద్ద జట్లకు షాకివ్వాలని భావిస్తోంది. అందుకే యువకులు, సీనియర్లతో కూడిన పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించారు సెలెక్టర్లు. పదిహేడు మందితో కూడిన బృందానికి జతిందర్ సింగ్ సారథ్యం వహించనున్నాడు. మంగళవారం ఎంపిక చేసిన స్క్వాడ్‌లో నలుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్స్‌కు చోటు దక్కడం విశేషం.

'ఆసియా కప్ ఆడాలనే మా కల సాకారమైంది. అంతర్జాతీయ వేదికపై తమ ప్రతిభను చాటేందుకు మా ఆటగాళ్లకు ఇది సువర్ణావకాశం. భారత్, పాకిస్థాన్ వంటి బలమైన జట్లతో తలపడడం ఏ క్రికెటర్‌కైనా కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. పొట్టి ఫార్మాట్‌లో ఏదైనా సాధ్యమే. ఒక్క అద్భుతమైన ఓవర్ చాలు మ్యాచ్ ఫలితం మారిపోవడానికి. మా బృందం పటిష్టంగా ఉంది. మా దేశంలో టీ20 టోర్నమెంట్ జరుగుతున్నందున మ్యాచ్ విన్నర్లనే ఆసియా కప్‌కి ఎంపికచేశాం అని ఒమన్ హెడ్‌కోచ్ దులీప్ మెండిస్ అన్నాడు.

అంతేకాదు పెద్ద జట్లతో ఆడేటప్పుడు ఒత్తిడి ఉంటుందని.. అందుకు మానసికంగా ధ్రుఢంగా ఉండేలా తమ ఆటగాళ్లకు శిక్షణ ఇప్పించామని కోచ్ వెల్లడించాడు. ఆసియా కప్‌లో మేము కచ్చితంగా ప్రభావం చూపిస్తాం. క్రికెట్ దేశంగా ఒమన్ ఎదుగుతోంది అని చాటుతాం. సీనియర్లు, యువకులతో కూడిన స్క్వాడ్ అద్భుతంగా ఆడుతుందని ఆశిస్తున్నా' అని ఆయన పేర్కొన్నాడు.

దేశవాళీలో, క్వాలిఫయర్ మ్యాచుల్లో రాణించిన కుర్రాళ్లకు ఆసియా కప్ బెర్తు కట్టబెట్టారు సెలెక్టర్లు. తొలిసారి జట్టులోకి వచ్చిన సూఫియన్ యూసుఫ్, జికిరా ఇస్లాం, ఫైజల్ షా, నదీమ్ ఖాన్‌లు ఈ టోర్నీతో టీ20ల్లో అరంగేట్రం చేయనున్నారు. భారత్, పాకిస్థాన్, ఆతిథ్య యూఏఈతో పాటు ఒమన్ జట్టు గ్రూప్ ఏలో ఉంది.

ఒమన్ స్క్వాడ్ : జతిందర్ సింగ్(కెప్టెన్), హమ్మద్ మిర్జా, వినాయక్ శుక్లా, సుఫీయన్ యూసుఫ్, అశిష్ ఒడెదరా, అమిర్ ఖలీం, హహమ్మద్ నదీమ్, సూఫియన్ మహమూద్, అర్యాన్ బిష్త్, కరన్ సొనావలే, జిక్రియా ఇస్లాం, హస్నైన్ షా, ఫైజల్ షా, ముహమ్మద్ ఇమ్రాన్, నదీమ్ ఖాన్, షకీల్ అహ్మద్ సమయ్ శ్రీవాత్సవ.




# బిజినెస్ Business

## మళ్లీ పెరిగిన బంగారం ధర..

### వెండి ఒకే రోజు రూ.3వేలు జంప్..!

న్యూఢిల్లీ: బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగి



తులం ధర రూ.1,00,400కి చేరుకుంది. మరో వైపు వెండి రూ.3వేలు పెరిగి.. తులం ధర రూ.1,18,000కి పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది.

ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలగించడం ప్రభావం చూపిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారులు సాంప్రదాయ సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడంతో బంగారం ధరలు పెరిగాయి. ఈ నిర్ణయం సెంట్రల్ బ్యాంకు స్వతంత్రపై ఆందోళనలు రేకెత్తించింది. అలాగే, ట్రంప్ చర్యలు వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడానికి ఫెడ్ నాయకత్వంపై అదనపు ఒత్తిడిని తీసుకువచ్చారు. ఇది బంగారానికి ప్రయోజనం చేకూర్చే చర్యగా సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం 0.37 శాతం పెరిగి ఔన్స్‌కు 3,378.37 డాలర్లకు ఎగిసింది. మరోవైపు, స్పాట్ సిల్వర్ 0.21 శాతం తగ్గి ఔన్స్‌కు 38.48కి చేరుకుంది.

అధ్యక్షుడు ట్రంప్ ఫెడ్ గవర్నర్ లిసా కుక్‌ను తొలగించిన తర్వాత యూఎస్ సెంట్రల్ బ్యాంక్ స్వతంత్రపై ఆందోళనల మధ్య డాలర్ మళ్లీ బలహీనపడడంతో స్పాట్ గోల్డ్ పెరిగిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలపై అనిశ్చితి సైతం పెరుగుదలకు కారణమని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఆగస్టు 27 నుంచి భారతదేశంపై అదనంగా 25 శాతం సుంకం విధించాలన్న ట్రంప్ చర్యలు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు శాంతి చర్చలలో ఏదైనా అర్థవంతమైన పురోగతిపై వ్యాపారులను సందిగ్ధంలో పడేస్తున్నాయి. మరో వైపు సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా చైనా, టర్కీ, బంగారు నిల్వలను భారీగా కొనుగోళ్లు చేయడంతో మార్కెట్‌లో ఊపు వస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 22 క్యారెట్ల పసిడి రూ.93,550 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,02,060 పలుకుతున్నది. వెండి కిలోకు రూ.1.30లక్షలుగా ఉంది.

## ట్రంప్ టారిఫ్ ఆందోళనలు..

### భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..!



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్ ఎగుమతి చేసే వస్తువులపై అమెరికా అదనపు సుంకాలు బుధవారం నుంచి అమలు కానున్నాయి. ఇప్పటికే 25శాతం సుంకాలు అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకాలు విధించగా.. బుధవారం (ఆగస్టు 27 నుంచి ) 50శాతానికి చేరనున్నాయి. ఈ క్రమంలో సుంకాల ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లు ఒకశాతానికిపైగా పడిపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,377.39 వద్ద నష్టాల్లో మొదలైంది. సుంకాల ఆందోళన నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడేలో 81,450.28 పాయింట్ల గరిష్టాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,685.98 పాయింట్లకు పడిపోయింది. చివరకు 849.37 పాయింట్ల నష్టంతో 80,786.54 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 255.70 పాయింట్లు తగ్గి 24,712.05 వద్ద స్థిరపడింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 13 పైసలు తగ్గి 87.69 వద్ద ముగిసింది. మార్కెట్లు దాదాపు 1,167 షేర్లు లాభపడగా.. 2,751 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ నష్టపోగా.. ఐషర్ మోటార్స్, హెచ్‌యూఎల్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటీసీ లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్నిరంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ, టెలికాం ఒకటి నుంచి రెండుశాతం వరకు తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.3శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం తగ్గాయి.

## దూకుడుమీదున్న యాపిల్..

### భారత్‌లో నాలుగో రిటైల్ స్టోర్ ప్రకటించిన టెక్ దిగ్గజం..



న్యూఢిల్లీ: దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబైలో రిటైల్ స్టోర్లను తెరిచిన సంస్థ.. మూడో స్టోర్‌ను బెంగళూరులో ఓపెన్ చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2వ తేదీన బెంగళూరులో తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ గత వారం ప్రకటించింది. ఇప్పుడు భారత్‌లో నాలుగో రిటైల్ స్టోర్‌ను యాపిల్ తాజాగా ప్రకటించింది. పూణెలో కోరెగావ్ పార్క్ ప్రాంతంలో సెప్టెంబర్ 4న ప్రారంభించనున్నట్లు మంగళవారం ప్రకటించింది.

### యాపిల్ కళ్లు చెదిరే డీల్..

భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోన్న యాపిల్ సంస్థ.. బెంగళూరులో భారీ ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. బెంగళూరు లో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్‌కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్‌లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది.

9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**




ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వినతిపత్రం బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ తహశీల్దార్ కి అందజేశారు.

ఈ సందర్భంగా గాదాసు రాంప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి, గద్దెనెక్కి 20 నెలలు గడుస్తున్నా ఆరు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ హామీలు ఇచ్చి ప్రజలను నయావంచనకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు 2 వేల నుంచి 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీలకు రూ. 12వేల ఆర్థిక సాహాయం ఎక్కడ పోయిందని విమర్శించారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు అందిస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని తెలిపారు. ఇలా ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలను నయావంచనకు గురి చేసిందని విమర్శించారు. వేంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వెల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, కార్యదర్శి బొప్పి శెట్టి సాయిరాం, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, నారోజు నరేష్, కాంసాని లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు బొనగిరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాల తయారీ

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్, బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్, శ్రీ మహాత్మా పబ్లిక్ స్కూల్ లలో బుధవారం గణేష్ చతుర్దని పురస్కరించుకొని విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాలను మంగళవారం తయారు చేయించారు. మట్టి గణపతే మహా గణపతి అనే భావనను విద్యార్థుల మనుషులలో నాటుకునేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివిధ స్కూళ్లో కరస్పాండెంట్ తంగేళ్ల రవిచంద్ర, ఎనగందుల సంతోష్, సరికొండ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాలు తయారని ప్రోత్సహిస్తామని, చిన్ననాటి నుండి పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వివిధ రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం పెరిగి ఈ జీవజలానికి ప్రమాదం ఏర్పడడంతో పాటు రసాయన రంగు వాడకం ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు తలెత్తయ అనే విషయాలని తెలియజేశారని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం తమ విద్యాసంస్థలలో మట్టి గణపతి విగ్రహాలను విద్యార్థులతో తయారు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రా%శీ%మోహన్ రెడ్డ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలిని, రైతులకు ఇబ్బందిగా మారిన సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా ను అప్గ్రేడ్ చేయాలని గ్రామాల్లో సి సి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి గ్రామాల్లో తాగునీటి సమస్య తొలగించాలి అన్ని గ్రామాల్లో మురుగుకాలువల నిర్మాణం చేపట్టి పారిశుధ్యంపై స్థానిక సిబ్బంది శ్రద్ధ వహించాలి. ప్రతి గ్రామానికి ప్రజా రవాణా వ్యవస్థ ను మెరుగుపరిచే దిశగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్ మందపురి రాజు యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల ఉపాధ్యక్షులు చిర నాగరాజు మునవతు బద్రు నాయక్ యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్ బిజెపి మండల నాయకులు మెరుగు శీను బండారి దినేష్ సోడియ సురేష్ మునవతు సంతోష్ నేతవత్తు నరేష్ యువ మోర్చా నాయకులు రాసాల రాకేష్ జక్కుల సందీప్ సంతోష్ భాస్కర్ సిద్దు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ఐసిఎన్ ఇండియా బాడీ బిల్డింగ్‌లో తృతీయ స్థానం దక్కించుకున్న సాయికుమార్...

### పోటీలలో మార్మోగిన పటాన్‌చెరు పట్టణం పేరు

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



ఐసిఎన్ ఇండియా నాచురల్ బాడీ బిల్డింగ్ పోటీలలో లుకలాపు సాయికుమార్ తృతీయ స్థానం దక్కించుకుని,పటాన్‌చెరు పట్టణానికి వన్నెతెచ్చారు. ఈ సందర్భంగా సాయికుమార్ మంగళవారం మాట్లాడుతూ... ఐసిఎన్ ఇండియా నాచురల్ బాడీ బిల్డింగ్ నిర్వహించిన పోటీలలో మొత్తం వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హైదరాబాదు నగరం క్రీడాకారులతోపాటు వివిధ రాష్ట్రాల నుండి సైతం క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. సంవత్సరానికి ఒకసారి నిర్వహించే ఈ పోటీలు ఆదివారం శంషాబాద్ లో జరిగాయి. వెయిట్ లిఫ్టింగ్,బాడీ బిల్డింగ్ తో పాటు తదితర అంశాలలో పోటీలు నిర్వహించారు. మెన్స్ బాడీ బిల్డింగ్ లో సుమారు 30 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. మెన్స్ బాడీ బిల్డింగ్ ఈవెంట్లో పోటీపడిన తనకు మూడవ స్థానం దక్కిందని తెలిపారు. బీరంగూడ కు చెందిన వ్యాయాంశాల జిమ్ నుండి ఈ పోటీలకు హాజరయ్యానని తెలిపారు. తన కోచ్ భాస్కర్ నేతృత్వంలో 90 రోజులపాటు కఠిన శిక్షణ తీసుకోగా,బాడీ బిల్డింగ్ పోటీలలో మూడవ స్థానం దక్కిందన్నారు. ఈ అరుదైన గౌరవం దక్కేలా శిక్షణ ఇచ్చిన తన కోచ్ భాస్కర్ కు సాయికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

### యూరియా కొరత లేదు

### రైతులకు ఆందోళన వద్దు

### రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**







వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి .లు ప్రత్యేక దృష్టి సారించి నిశితంగా పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రావు తెలిపారు.

మంగళ వారం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి.లు,జిల్లా వ్యవసాయ అధికారులు, సహకార శాఖ అధికారులతో ఉమ్మడి జిల్లా లో జిల్లాల వారిగా యూరియా లభ్యత,సరఫరా,ఇండెంట్ ఎంత అవసరం సమీక్షించారు .సమావేశంలో ఎం.ఎల్.సి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి,అచ్చంపేట శాసన సభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ,నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, నారాయణ పేట శాసన సభ్యురాలు చిట్టెం పర్ణికా రెడ్డి,వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, డి.సి.సి. బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు. సమావేశం లో ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లు జిల్లాల వారీగా పంటల సాగు అంచనా, సాగు అయిన పంటల వివరాలు, యూరియా ఇండెంట్,స్టాక్ లభ్యత,సరఫరాపై తీసుకున్న చర్యలు వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి ఎరువుల డీలర్ లపై,నకిలీ విత్తనాలు విక్రయించిన ,అధిక రేటుకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి.లను ఆయన ఆదేశించారు. యూరియా పంపిణీ జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయని వాస్తవంగా కేంద్రం నుండి రావాల్సిన 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా ఇప్పటివరకు 5.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఇంకా సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని తెలిపారు. పూర్తిగా యూరియా వస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది రాదని తెలిపారు.రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్రంతో, కేంద్ర మంత్రులతో మాట్లాడి వెంటనే యూరియా రాష్ట్రానికి వచ్చేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కొన్ని ప్రైవేటు షాపులలో ఎక్కువ రేటుకు యూరియా విక్రయిస్తూ యూరియాతో పాటు గ్రాన్యూల్స్ కొంటేనే ఇస్తామని చెబుతున్నారని అలాంటి షాపులు కానీ సొసైటీలలో కానీ అధిక ధరలకు విక్రయిస్తే వాటిని వెంటనే సీజ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. . రైతులలో యూరియా దొరకదేమో అనే భయాందోళనలు ఉండకుండా వారికి నచ్చ చెప్పాలన్నారు.

యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,ఎప్పటి కప్పుడు రేకుల వారీగా వచ్చిన యూరియా ఇండెంట్ ను అవసరం ఉన్న చోట సమర్థంగా పంపిణీకి కి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ముఖ్యంగా ప్రైవేట్ డీలర్ ల వద్ద ఉన్న స్టాక్ సక్రమంగా సరఫరా అయ్యేలా ఆయా జిల్లా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా వ్యవసాయ సీజన్ ముగిసే వరకు ప్రతి ఎరువుల షాప్,పి. ఏ.సి.ఎస్ , ఆగ్రో సేవా కేంద్రాల వద్ద ఒక్కొక్క షాప్ కు ఒక అధికారిని నియమించాలని, వారికి బాధ్యతలు అప్పగించాలని, యూరియా ఇండెంట్ ఎంత వచ్చింది స్టాక్ లభ్యత ఎంత ఉంది, ఎంత సరఫరా చేశారు. తదితర విషయాలపై పక్కా గా మానిటర్ చేయాలని అన్నారు. పోలీస్ అధికారులు కూడా వ్యవసాయ అధికారులు,ప్రతి షాప్ వారిగా నియమించిన అధికారులతో సమన్వయం చేసుకోవాలని, యూరియా సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. యూరియా, ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్న ప్రైవేట్ డీలర్లతో, శాసన సభ్యులతో జిల్లా కలెక్టర్ లు సమావేశం నిర్వహించి వారికి యూరియా సరఫరా పై తగు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.అదే విధంగా జిల్లాలో మండలం నుండి గ్రామానికి కావలసిన యూరియా రైతులకు సరఫరా చేసేలా ప్రయోగాత్మకంగా ఒక మండలంను తీసుకొని యోచన చేయాలని ఆయన సూచించారు.సాగుకు అవసరమయ్యే యూరియా సరఫరాపై వాస్తవిక కోణంలో కావలసిన యూరియా కు అధికారులు ఇండెంట్ పెట్టాలని సూచించారు.నానో యూరియా వాడకం ప్రయోజనాలు గురించి కూడా వ్యవసాయ అధికారులు రైతులకు వివరించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ లు జిల్లాలో యూరియా వచ్చిన సరఫరాపై ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా వివరించాలని అన్నారు

సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం లో వరి సాగు మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే ఎక్కువగా నార్లు వేశారని నియోజకవర్గం రైతులు ఎక్కువ మొత్తంలో కొని నిల్వ చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సెంటర్ ను వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయాలని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని అవసరమైన మేర సరఫరా చేస్తామని వారికి భరోసా ఇవ్వాలని ఆయన తెలిపారు. కొంతమంది డీలర్లు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించి రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రైవేట్ డీలర్ లు యూరియా తో పాటు గుళికలు తీసుకోవాలని రైతులను ,ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాలను కూడా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని ఆయన అన్నారు. అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు సరఫరా చేయకుండా దాచి ఉంచి కృత్రిమ కొరత సృష్టించి రేటు పెంచి అమ్ముతున్నారని, రైతులు యూరియా వస్తలేదని ఆందోళన చెందుతున్నారని, వచ్చిన యూరియాను శాస్త్రీయంగా వాడితే సరిపోతుందని రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు సక్రమంగా సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నారాయణపేట శాసనసభ్యురాలు పర్ణికా రెడ్డి మాట్లాడుతూ యూరియా సరఫరాలో లోడు సమయానికి రావడం లేదని సమయానికి వచ్చేలా అధికారులు చొరవ తీసుకోవాలని అదేవిధంగా అధికారులు యూరియా సరఫరా నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాపై అధికారులు పర్యవేక్షించి సక్రమంగా సరఫరాకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి దేవరకద్ర, ఇతర ప్రాంతాల నుంచి కూడా వచ్చి యూరియాను కొనుగోలు చేస్తారని, జిల్లా కేంద్రంలోని ఎరువుల షాపులకు ఎక్కువ యూరియా కేటాయించాలని కోరారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లో వెల్దండ ఊరుకొండ మండలాలకు యూరియా ఎక్కువగా సరఫరా చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.జానకి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, నారాయణపేట ఎస్. పి. యోగేష్ గౌతమ్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎస్. పి.రావుల గిరిధర్, గద్వాల్ కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్ పి. శ్రీనివాస్ రావు లు, మహబూబ్ నగర్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించండి

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. కార్పొరేటర్

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే.. కార్పొరేటర్ హాజరై.. ప్రజలకు వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు.పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలిపారు.నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అర్థవంతమైన బోధనకు టిఎల్ఎం తప్పనిసరి

### టిఎల్ఎం తోనే విషయ అవగాహన....

### మండల విద్యాధికారి

### ఎండి .సలీం షరీఫ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



మంగళవారం కోదాడ మండల స్థాయి టీఎల్ఎం ప్రదర్శన పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ టిఎల్ఎం ప్రదర్శన పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ప్రాథమికోన్నత స్థాయిలో విద్యార్థులకు విషయ అవగాహన అర్థవంతమైన సులభతరమైన బోధనకు టిఎల్ఎం వాడాలని సూచించారు. చుట్టూ పరిసరాలలో అతి తక్కువ ఖర్చుతో విద్యా బోధనకు సంబంధించిన బోధనోపకరణాలను ప్రతి పాఠశాల సబ్జెక్టు ఉపాధ్యాయులు సొంతంగా తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు టిఎల్ఎం తయారీలో ఉపాధ్యాయులు విద్యార్థుల భాగస్వామ్య ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఉత్తమ ప్రదర్శన పది పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది అని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో టిఎల్ఎం ఉత్తమ ప్రదర్శన తో చేసి కోదాడ మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. తెలుగు విభాగంలో బి .సుజాత ఎంపీపీ ఎస్ గర్ల్స్ ఆజాద్ నగర్, జీ.వి. కిరణ్మయి ఎంపీపీ ఎస్ ముస్లిం బజార్, సుమయ్య పర్వీన్ ఉర్దూ మీడియం , ఇంగ్లీష్ విభాగంలో ఏ. పద్మ ఎంపీపీ ఎస్ బాలాజీ నగర్, గణితం పి .కవిత ఎంపీపీ ఎస్ గణపవరం, బి .ఆర్ .సి రెడ్డి ఎంపీపీ ఎస్ లక్ష్మీపురం, ఎస్. బుల్లయ్య ఎంపీపీ ఎస్ రెడ్లకుంట, సాంఘిక శాస్త్రం జే. సమత ఎంపీపీ ఎస్ టీబీ పాలెం, ఎస్. కె. అఫ్రీన్ యుపిఎస్ ఉర్దూ మీడియం కోదాడ, ఎస్.కె నేహా యుపిఎస్ ఉర్దూ మీడియం కోదాడ బెస్ట్ టిఎల్ఎం మండల్ లెవెల్ సంబంధించిన సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కోదాడ మండల స్థాయి ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలలలో ఆగస్టు వరకు జరిగిన బోధన కార్యక్రమాలను, అభ్యసనా అభివృద్ధి కార్యక్రమాలను, నూతన విద్యార్థుల నమోదును,ఎఫ్ ఎల్ ఎన్, లిప్ ,ఫార్మేటివ్ పరీక్షలు, మధ్యాహ్న భోజనం, పాఠశాలల వసతులు సౌకర్యాలు భవిష్యత్తు ప్రణాళిక గురించి చర్చించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులందరూ అభ్యసనాభివృద్ధి కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో చదవడం రాయడం గణిత చతుర్విధ ప్రక్రియలు సాధన కార్యక్రమాన్ని పూర్తి చేయవలసి ఉన్నదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజు, రామారావు, వెంకటేశ్వర్లు, మండల రిసోర్స్ పర్సన్ లు గడ్డం రవిచందర్, రామా నాయక్, ఏ పద్మ, సుమయ్య పర్వీన్, అంకులయ్య, అజీముద్దీన్, వేణుబాబు , స్రవంతి, సిఆర్పిలు కోదాడ మండల స్థాయి ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ డివిజన్ పరిధిలో అధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లుతున్న శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ రాజ్, జనరల్ సెక్రటరీ లు బిఎస్ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు, ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రాము ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్ , నాని పంతులు ల సమక్షంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ఆలయం వద్ద భక్తుల కి పంపిణీ చేశారు. భక్తులు తాము తలపెట్టె కార్యాలలో విఘ్నాలు తొలగించి విజయాలను అందించే గణపతి నవరాత్రుల కార్యక్రమం ను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించి స్వామి వారి విశేషమైన ఆశీర్వాదములు పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

## డ్రంక్ డ్రైవ్ కేసులో ఒక రోజు జైలు శిక్ష




**సూర్యాపేట టౌన్ ఆగస్టు 27, అక్షిత న్యూస్:**

ఎస్పీ నరసింహ ఆదేశానుసారం రోజువారీ వాహన తనిఖీల్లో భాగంగా సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికీ ఒక రోజు జైలు శిక్ష, మరో ఆరుగురికి జరిమానా విధిస్తూ మంగళవారం ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పివి రమణ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్



అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నాన్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

## మిరాయ్ సినిమా మరో వారం వాయిదా




హనుమాన్ సినిమాతో ప్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

## చిత్ర నిర్మాణ రంగంలోకి జయం రవి

### రవిమోహన్ స్టూడియోస్ నిర్మాణ సంస్థకు శ్రీకారం



ఒకవైపు మాజీ భార్య ఆర్తితో విడాకుల వివాదంతో వార్తల్లో నిలుస్తునే.. మరోవైపు తన కెరీర్‌లో కీలక ముందడుగు వేశాడు నటుడు జయం రవి (రవి మోహన్). తాజాగా ఈ నటుడు 'రవిమోహన్ స్టూడియోస్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించాడు. చెన్నైలో ఈ వేడుక ఘనంగా జరుగగా.. ఈ ఈవెంట్‌కి రవి తన ప్రేయాసి కెన్నిషాతో కలిసి వచ్చి ఘనంగా ప్రారంభించారు. ఇక ఈ వేడుకకు.. ముఖ్య అతిథులుగా కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, తమిళ హీరోలు కార్తీతో పాటు-, శివకార్తికేయన్ సూర్య, అథర్వ, జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్, దర్శకురాలు సుధా కొంగరతో పాటు- పలువురు స్టార్ సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మించబోయే తొలి రెండు సినిమాలను కూడా ప్రకటించారు. అందులో మొదటి సినిమాలో రవి మోహన్ హీరోగా కార్తీక్ యోగి దర్శకత్వంలో తెరకెక్కబోతుంది. సూర్య ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నాడు. ఇక రెండవ సినిమాలో హాస్య నటుడు యోగిబాబు లీడ్ లో రాబోతోంది. ఈ సినిమాను స్వయంగా రవి మోహన్ దర్శకత్వం వహించబోతున్నాడు.

## క్యూట్ స్టైల్‌తో కవ్విస్తున్న కుర్ర భామ పాయల్ రాజ్ పుత్



పాయల్ రాజ్ పుత్.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. అయినా కూడా క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది.తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. పాయల్ రాజ్ పుత్.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. అయినా కూడా క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసు కుంది. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించు కుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. అందం, అభినయంతో ప్రేక్షకుల ను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపిం చింది ఈ వయ్యారి భామ. ఫస్ట్ మూవీ హిట్టై నా ఆ తర్వాత మాత్రం వరుసగా నిరాశపరి చాయి.ఎన్టీఆర్: కథానాయకుడు, లవ్, వెంకీమామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించింది. నటనపరంగా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డా కూడా హిట్స్ మాత్రం రాలేదు. వరుసగా సినిమాలు చేసినా కూడా..ఆర్‌ఎక్స్ 100, మంగళవారం సినిమాలు తప్ప మిగిలినవేవి హిట్ కాలేదు. తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. క్యూట్ స్టైల్ తో క్రేజీ ఫోజులిచ్చింది పాయల్. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెం ట్స్ చేస్తున్నారు. సినిమాలు లేకపోయినా పాయల్ సోషల్ మీడియాలో అభిమానులకు ఎప్పుడూ టచ్ లో ఉంటుంది. ఈ చిన్నదానికి నుంచి సాలిడ్ హిట్ కోసం చూస్తున్నారు ఫ్యాన్స్.

## యథావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి



క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది.

## వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం





టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబి నేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైం ది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వం లో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడం తో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నా యి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకుల తో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# డిండి పట్టణ కేంద్రంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

**శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి మహిళలు బోనాలు నైవేద్యం సమర్పించారు..**



**డిండి / అక్షిత ప్రతినిధి :**

డిండి పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా మహిళలు భక్తి, శ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి బోనాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో డిజె సప్పులతో బొడ్రాయి దగ్గరికి వెళ్లి మొక్కలు చెల్లించుకుని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం దగ్గర పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా బోనం నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా భక్త శ్రద్ధలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని వేడుకున్నారు. ఈ సందర్భంగా పాడి పంటలతో, పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, సాయిలు, రామస్వామి, గంగయ్య, యాదగిరి, వెంకటయ్య, బాలయ్య, వెంకటయ్య, గోవర్ధన్, అర్జున్, ఉతుకాంత్, రాములు, కె, రాము, తేజ, గణేష్, సాయిబాబు, వెంకటేష్, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో అలసత్వం ఉండకూడదు.

**ఎంఇఓ ప్రభుదయాల్ .**



**భద్రాద్రి కొత్తగూడెం/అక్షిత న్యూస్**

పాఠశాల విద్యా రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణల అమలులో ఎలాంటి అలసత్వం చోటుచేసుకోకూడదని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ హెచ్చరించారు. ప్రభుత్వం విద్యార్థులు, ఉపాధ్యాయుల రోజువారీ హాజరును మెరుగుపరచేందుకు ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్) ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అదేవిధంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, వర్క్‌బుక్స్, లైబ్రరీ పుస్తకాలు, సైన్స్ ల్యాబ్ పరికరాలు, ఏకరూప దుస్తులు అందజేస్తోంది. ఈ సదుపాయాల వినియోగం, అమలుపై పాఠశాల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతి నెలా సమీక్షలు తప్పనిసరిగా జరగాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో నేడు కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఇఓ ప్రభుదయాల్ సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల రోజువారీ హాజరు, ఎఫ్ఆర్ఎస్ నమోదు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మెనూ నిర్వహణ, లైబ్రరీ పుస్తకాల వినియోగం, ఈ నెలలో జరిగిన విద్యా కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. విద్యార్థుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్లక్ష్యానికి తావులేదని ఎంఇఓ సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని సకల హెచ్ఎంలు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పీలు, డిఆర్పీలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి




**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని అన్ని గ్రామాలలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు సంజీవులు గౌడ్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. అలాగే గ్రామంలో వీధిలైట్లు మురికి కాలువలు సీసీ రోడ్ల సమస్యలను అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు అని ఈ విషయంపై వెంటనే స్పందించి అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు . లేని ఎడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బూర్గు సురేష్ గౌడ్ గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు గారు, ముచ్చంతుల సిద్ధారెడ్డి, చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు గారు, నాయకులు మన్నె సత్య వర్ధన్, కుర్రారం బాల నరసయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, మండల కార్యదర్శి గంధాల సత్యనారాయణ, మండల కార్యదర్శి పోలోజు రవి చారి, బాల్ రెడ్డి, రాములు,చంద్రమౌళి, సిద్ధులు, పరమేష్, ప్రకాష్ రెడ్డి, వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంగువాయిబాడవ గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి

**సిపిఎం డిమాండ్**



**దుమ్ముగూడెం / అక్షిత న్యూస్.**

దుమ్ముగూడెం మండలం మంగువాయిబాడవ గ్రామంలో కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు.

గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామ సాధారణ సభలో ఆయన మాట్లాడుతూ ....రాత్రి వేళల్లో చీకట్లో రోడ్ల మీద నడవడం కష్టమవుతోందని, వెంటనే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు పాఠశాల లేకపోవడం వల్ల చిన్నారులు నల్లబెల్లి, అంజుబాక వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని, వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి గ్రామంలోనే పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, గ్రామ రహదారులు మంజూరు చేయాలని, రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు సోలార్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, శాఖ సభ్యులు తుర్రం సుబ్బారావు, కల్లూరి శ్రీను, సారయ్య, పర్శిక వెంకయ్య, చందారావు, సీతమ్మ, వీరమ్మ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలో మత్తు మాఫియా








**యూనివర్సిటీనే గంజాయి డ్రగ్స్ సర్ఫరా కు డెన్ గా మార్చుకున్న ఫెడ్లర్లు..**

**నార్కోటిక్ పోలీసుల వలలో విద్యార్థి డ్రగ్ రాకెట్..**

**ఐదుగురు విద్యార్థుల డ్రగ్ టెస్ట్ లో పాజిటివ్ , పెడ్లర్ల అరెస్ట్..**

**రాడర్‌లో మరో 50 మంది విద్యార్థులు..**

**మేడ్చల్ అక్షిత బ్యూరో :**

చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఈ అంశం ప్రతి కళాశాలలో పాఠశాలలో విన్నాం కానీ కొందరు విద్యార్థులు డ్రగ్స్ మత్తులో మునిగి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. చదువుకోమని తల్లిదండ్రులు కళాశాలకు పంపిస్తే మత్తుకు బానిసలై డ్రగ్స్ దందా మొదలుపెట్టిన వారి ఆటలు నార్కోటి పోలీసులు గుట్టు రట్టు చేశారు..దుండిగల్ పురపాలక పరిది బహదూరపల్లి లో టెక్ మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం రేపాయి. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం యాంటీ ఆక్సిడెంట్ నార్కోటిక్ డీసీపీ సైదులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం తనిఖీలు నిర్వహించింది. తనిఖీల్లో 1.5 కేజీల గంజాయి, 45 గ్రాముల ఓజీ వీడ్, 28 డ్రగ్స్ ప్యాకెట్లు, వెయింగ్ మిషన్, స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 14 మంది విద్యార్థులను పరీక్షించగా ఐదుగురు విద్యార్థులకు పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది.

**ఒకరు ఆర్డర్ చేస్తే ఇంకొకరు డబ్బు చెల్లింపులు , మరొకరు సరఫరా**

ఈ ముగ్గురి ఆటతో విద్యార్థులు, స్థానిక పెడ్లర్స్ కలిసి పెద్ద ఎత్తున డ్రగ్ వ్యాపారమే నడిపారు. ఎట్టకేలకు తెలంగాణ నార్కోటిక్ బృందం జాగ్రత్తగా వారి రహస్య రాకెట్‌ను గుట్టురట్టు చేసింది.

**ఢిల్లీ టు హైదరాబాద్ టెక్ మహీంద్రా డ్రగ్ సరఫరా**

ఢిల్లీ, బీదర్‌ల నుంచి గంజాయి, వీడ్ కొరియర్ సేవల ద్వారా హైదరాబాద్‌కు తరలించారు. నైజీరియాకు చెందిన నిక్ అనే వ్యక్తి %వీణహీూ% మాత్రలు సరఫరా చేస్తూ ఉండగా, దుండిగల్ మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులు భాస్కర్, దినేష్ అతనితో సంప్రదింపులు జరిపారు. ఫోన్‌పే, ఎటిఎం లావాదేవీల ద్వారా చెల్లింపులు చేసి, కొరియర్ ద్వారా వాటిని తెప్పించారు. క్యాంపస్‌లో చదువుతున్న విద్యార్థులని , స్నేహితుల నమ్మకాన్ని ఆయుధంగా మార్చుకొని హాస్టళ్లలో, గుమ్మికూడి మత్తు పదార్థాలను పంచారు. ఒక్క గ్రాము ఓజి వీడ్‌ను ₹2,500కి అమ్ముతూ, విద్యార్థులు రోజూ భారీగా ఖర్చు చేస్తు నార్కోటిక్ పోలీసులకు పట్టుబడ్డారు.

నిందితుల పై పోలీసులు క్రైమ్ నం. 8/2025 కింద, సెక్షన్లు 8(సి), 20(బి), 2(బి)(2)(ఏ), 27, 29 ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. డ్రగ్స్ రవాణా, వినియోగం కేసులో ప్రధాన నిర్వాహకుడు మణిపూర్ కు చెందిన నెవెల్ టోంగ్‌బ్రామ్ (21) , జీడీమెట్లలో నివసించే అంబటి గణేష్ (24) హైదరాబాదులో పంపిణీ కార్యక్రమం చూసే వాడు , ఇక్కడే నివసించే బూసా శివకుమార్ (26) బీదర్ , కర్ణాటక నుండి గంజాయి తెచ్చి గణేష్ కు సరఫరా చేసేవాడు , ఇక ఢిల్లీకు చెందిన మొహమ్మద్ అషర్ జావెద్ (21) క్యాంపస్ డిస్ట్రిబ్యూటర్ పాత్ర పోషించాడు.

**స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు**

1.15 కిలోల గంజాయి, 47 గ్రాముల ఓజి వీడ్, డ్రగ్ ప్యాకింగ్ పౌచ్‌లు, డిజిటల్ తూకం యంత్రం, పలు మొబైల్ ఫోన్లు స్వాధీనం . 50 మంది విద్యార్థులు డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు ఈగిల్ గుర్తించింది. మత్తు పదార్థాలను సామాగ్రిని ఈగల్ టీం సీజ్ చేసింది.

**మహీంద్రా యూనివర్సిటీ నిర్లక్ష్యం... ఉలిక్కిపడ్డ విద్యార్థుల తల్లిదండ్రులు**

బంగారు భవిష్యత్తు కోసం పిల్లలను కళాశాలకు పంపిస్తే యూనివర్సిటీ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు మత్తుకు బానిసలు అయ్యారని పలువురు తల్లిదండ్రులు ఆరోపణ చేశారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థులకు ఇంత డబ్బు ఎక్కడ నుండి వస్తుంది, వారిపై ఎప్పటికప్పుడు నిగా ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు సమాచారం ఇస్తే ఇలా జరిగేది కాదని వాపోయారు, యూనివర్సిటీ అధికారులు హాస్టళ్లలో తనిఖీలు ఎందుకు చేయలేదు ? కొరియర్ సంస్థలు మత్తు పదార్థాలను ఎలా సరఫరా చేయగలతున్నాయి ? యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు.

**సమాజానికి ఈగిల్ టీం సూచనలు**

గంజాయి అనేది మత్తు వ్యసనానికి ద్వారం అదే విద్యార్థులను నరక కూపంలోకి నెడుతోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యూనివర్సిటీ అధికారులు, సమాజం కలిసి మాత్రమే యువతను రక్షించగలరు" అని ఈగిల్ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్నారు , డ్రగ్ సమాచారాన్ని ఈగల్‌కు (1908, 87126 71111) తెలియజేయాలని నార్కోటిక్ బృందం పిలుపునిచ్చింది

# గంజాయి అక్రమ రవాణా

**అంతరాష్ట్ర ముఠా అరెస్టు**

**1350గ్రాముల గంజాయి, 22గంజాయి చాక్లేట్లు, 8మొబైల్స్, 3బైకులు స్వాధీనం**

**డిఎస్పీ రాజశేఖర్‌రాజు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న 10 మంది అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేసి, 1350 గ్రాముల గంజాయి, 8 మొబైల్ ఫోన్లు, 3మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖరరాజు తెలిపారు. మంగళవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం ఫూడ్ కిచౌక్ గోగుర్ టౌసకు చెందిన రాజ్ కుమార్, సికిందర్, మిర్యాలగూడ పట్టణానికి చెందిన సమీర్ ల వద్ద మాదక ద్రవ్యాలు, గంజాయి కొనుగోలు చేసి మిర్యాలగూడ, మాడ్గులపల్లి మండలానికి చెందిన యువకులకు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మాడ్గులపల్లి మండలం పూసలపాడు గ్రామానికి చెందిన కొండేటి యశ్వంత్ అలియాస్ చింటును పరిచయం చేసుకుని యువతకు గంజాయి అమ్ముతున్నారని తెలిపారు. ఈ నెల 25న రాజ్ కుమార్ పటేల్ యశ్వంత్ చీంటు గంజాయిని కోడెల శివ, బొల్లెంపల్లి విష్ణు, బుర్రి లోకేష్, వంశీ, దైద సందీప్, పందిరి చరణ్ తేజ, మిర్యాల వివేకానందరెడ్డి, బుర్రి నవీన్ లకు అమ్మడానికి కొండేటి యశ్వంత్ బండి మీద మాడ్గులపల్లి పాత రైల్వే క్వార్టర్స్ వద్ద గంజాయి, గంజాయి చాక్లెట్స్ అందిస్తున్నరన్నారనే విశ్వసనీయ సమాచారంతో మాడ్గులపల్లి పోలీసులు వెళ్లి పట్టుకున్నారని ఆయన తెలిపారు. వారి నుండి 1350 గ్రాముల గంజాయి, 22 గంజాయి చాక్లెట్లు స్వాదీనం చేసుకున్నారని తెలిపారు. 13 మంది నిందితుల్లో 10మందిని అరెస్టు చేశామని ఆయన తెలిపారు. రాజ్ కుమార్ పటేల్, కొండేటి యశ్వంత్, కోడెల శివ, బొల్లెంపల్లి విష్ణు, బుర్రి లోకేష్, దైద సందీప్, గుండెబోయిన వంశీ, పందిరి చరణ్ తేజ, మిర్యాల వివేకానందరెడ్డి, బుర్రి నవీన్, శివం ఫార్మ డైరెక్టర్ లున్నారని ఆయన తెలిపారు. కేసును చేదించిన రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, మాడ్గులపల్లి ఎస్ఐ ఎస్.కృష్ణయ్య, ఎఎస్ఐలు నర్సింహారావు, వెంకటేశ్వర్లు, ఎండి.జాఫర్ హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కాన్స్టేబుల్స్ సైదులు, సైదిరెడ్డి, అనిల్, ఆంజనేయులు, యాదయ్య, నరేష్, సైదులు, శ్రీనునాయక్, డ్రైవర్ సురేష్ లనుఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.

# నెక్కొండ మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**గణేష్ ఉత్సవాలు: శాంతి భద్రతలపై ఎస్.ఐ. మహేందర్ కీలక సూచనలు**




**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:**

గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా నెక్కొండ మండల ప్రజలందరికీ నెక్కొండ ఎస్.ఐ.మహేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఆయన గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన కమిటీలకు విజ్ఞప్తి చేశారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అదే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్.ఐ. కోరారు. ముఖ్యంగా, వినాయక ప్రతిష్టాపన మరియు నిమజ్జనం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

**ప్రతిష్టాపనలో భద్రతకు ప్రాధాన్యత:**

పెద్ద విగ్రహాలను ప్రతిష్టించే కమిటీలు స్థానిక పోలీసులు లేదా గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి తప్పకుండా ముందస్తు అనుమతి తీసుకోవాలి. భారీ విగ్రహాలకు పటిష్టమైన వేదికలను ఏర్పాటు చేయాలి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, హై-టెన్షన్ వైర్లకు దూరంగా మండపాలను ఏర్పాటు చేయాలి. అగ్ని ప్రమాదాల నివారణకు మండపాల వద్ద నాణ్యమైన వైర్లను ఉపయోగించాలని, అగ్నిమాపక పరికరాలు లేదా ఇసుక బకెట్లు అందుబాటులో ఉంచడం తప్పనిసరి అని సూచించారు.

**నిమజ్జనంలో అప్రమత్తత అవసరం:**

నిమజ్జనం కోసం ప్రభుత్వం లేదా స్థానిక అధికారులు సూచించిన ప్రదేశాల్లో మాత్రమే విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఎస్.ఐ. తెలిపారు. ఈత రానివారు నీటిలోకి వెళ్లవద్దని, నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిమజ్జన యాత్రలో, నిమజ్జన ప్రదేశంలో మద్యం సేవించవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ సూచనలన్నీ పాటిస్తూ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్.ఐ. మహేందర్ ప్రజలకు సూచించారు.

ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారు ఆధ్వర్యంలో వినాయక పర్వదిన సందర్భంగా 300 మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి వెంకట రామారావు సెక్రెటరీ గెల వెంకటరమణ గుప్తా కోశాధికారి దండ రవీంద్రబాబు వల్లంచెట్ల భాస్కర్ రావు వెల్లంపల్లి శ్రీనివాసరావు గెల జగన్మోహన్రావు చిట్ల భాస్కర్ రెడ్డి ఎలమద్ది లెనిన్ పొనగాని శ్రీనివాసరావు ఎర్ర సైదయ్య పచ్చ తిరుపతయ్య మందడపు వెంకటేశ్వర్లు షేక్ ఖాసిం సాహెబ్ వాసం లక్ష్మయ్య కనపర్తి కోటేశ్వరరావు బండారుపల్లి నాగేశ్వరావు దేవరశెట్టి లక్ష్మణరావు రాయల్ రమేష్ గంజికుంట్ల వెంకన్న కటికోళ్ల చిన్నికృష్ణ కనపర్తి కోటేశ్వరావు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీజే బృందం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అధ్యక్షులు షేక్ ఖాసిం తన బృందంతో కలిసి నూతన కలెక్టరేట్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ ముజాహిద్‌ను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అధికారి ముజాహిద్ కూడా సంస్థ ప్రతినిధులతో సానుకూలంగా స్పందించి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎ గఫార్ కోశాధికారి ఎండి హకీమ్ కార్యదర్శి సయ్యద్ రఫీ సభ్యులు ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా విజేతలకు బహుమతులు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ మిర్యాలగూడ మండల స్థాయి అండర్ 14, 17 బాలబాలికల క్రీడలు మంగళవారం ముగిశాయి. ఎంఇఒ





లావూరి బాలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ్యం పొందాలని, క్రీడలు మానసిక శారీరక వికాసానికి ఎంతో పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులకు బహుమతులను సొంత ఖర్చులతో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డి కృష్ణ కాంత్నాయక్, పీడీలు శ్రీనివాస్ రెడ్డి, శోభారాణి, మనోహరి, వెంకటరత్నం, ఇందిరా, షాహిన్, నరేష్, బిఎల్ఆర్ బ్రదర్స్ ఆడావత్ అశోక్, నాగునాయక్, అశోక్ చారి పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా మహమ్మద్ ముజాహిద్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా మహమ్మద్ ముజాహిద్ బాధ్యతలు స్వీకరించినారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

## ధర్మ సమాజ్ పార్టీ అడవిదేవులపల్లి మండల కన్వీనర్ గా సాతులూరీ కళ్యాణ్ ఏకగ్రీవ ఎన్నిక

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**



విద్యార్థి దశ నుంచి అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్తూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యధికారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నటువంటి ధర్మ సమాజ్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ తరి ఎల్లయ్య ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ అడవిదేవలపల్లి మండల కన్వీనర్ గా సాతులూరి కళ్యాణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సాతులూరి కళ్యాణ్ మాట్లాడుతూ మండలంలో ధర్మ సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,బహుజన రాజ్యం కోసం పని చేస్తూ,ముందుకు వెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మహారాజ్,సైదులు మహారాజ్,దేవేందర్ మహారాజ్, కళ్యాణ్,లక్ష్మణ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వాహనాల రాకపోకలకు ఆటంకం: నాగ్‌పూర్

**విజయవాడ రహదారి బ్రిడ్జిల ఎత్తు పెంచాలని రైతుల డిమాండ్**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**

నాగ్‌పూర్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంలో భాగంగా వరంగల్ జిల్లా, నెక్కొండ మండలంలో నిర్మిస్తున్న బ్రిడ్జిల ఎత్తు తక్కువగా ఉండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులకు ఉపయోగించే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని వారు తెలిపారు. దీంతో బ్రిడ్జిల ఎత్తును పెంచాలని రైతులు జాతీయ రహదారుల సంస్థ అధికారులను కోరారు.మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ఎన్‌హెచ్‌ఏఐ కార్యాలయంలో మాజీ ప్రజాప్రతినిధులు, రైతు ప్రతినిధులు అధికారి శివశంకర్‌ను కలిశారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిల ఎత్తు కేవలం 14 అడుగులు మాత్రమే ఉందని వారు వివరించారు. ఈ ఎత్తు ట్రాక్టర్లు, పొక్లెయిన్‌లు వంటి భారీ వ్యవసాయ వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తుందని వారు తెలిపారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జిల ఎత్తును కనీసం 20 అడుగులకు పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు.

రైతుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన శివశంకర్, ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన హామీతో రైతులకు కొంత ఊరట లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, మాజీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుంటుక సోమయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**ఆర్.జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్లూరు**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఈ సందర్భంగా జిల్లా, మండల, గ్రామ ప్రజలకు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి(బంగ్లా బాబు) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రులలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మండపాల దగ్గర షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ కార్మికులు ఎప్పటికప్పుడు పరిసరాల్లో శుభ్రంగా పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మండపాల వద్దకు దారి ఏర్పాటు చేయాలని చిన్నపిల్లలకు, వృద్ధులకు, మండపాల వద్ద వద్ద ఎలాంటి ఇబ్బంది కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మండప నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి పండుగ జరుపుకుంటున్న, రాష్ట్ర, వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల పరిధిలోని, అన్ని గ్రామాలా ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని, వినాయకుడి ఆశీస్సులు మీ కుటుంబానికి మీకు ఎల్లప్పుడూ ఉండాలని, ఈ పండుగ మీ జీవితంలో ఆనందం శ్రేయస్సు మరి శాంతిని తీసుకురావాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. జగదీశ్వర్ రెడ్డి(బంగ్లా బాబు) ఒక ప్రకటనలో తెలిపారు.

## బిల్లా శివాని రేడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ




**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాయపర్తి మండల కేంద్రంలోని మండల సమైక్య భవనంలో సుమారు 50 మంది సీఏ లకు బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి 50 హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందచేశారు. అనంతరం మండలంలోని గుబ్బడి తండాలో పర్యటించి తండావాసుల సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి పరిస్కరిస్తానాని హామీ ఇచ్చి హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను తండా వాసులకు అందచేశారు. రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 80 మంది అంగన్వాడీ టీచర్లకు బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80 హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అందచేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేదవారికి ఏదో ఒక విధంగా సహాయం అనే దృఢ సంకల్పంతో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మీ మీ తండాల్లో ఏ సమస్యలో ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి సహకరిస్తానానీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, ఎండీ నయీమ్, కిషన్ నాయక్, యాకుబ్ నాయక్, విజయ్ నాయక్, బద్రు నాయక్, వీరన్న, వెంకటేష్ నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మంగళవారము కొమురవెల్లి మండలంలోగల ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి.46 రోజుల హుండీ ఆదాయం ఈ క్రింది విధంగా సమకూరినదినగదు 45,79,870/-రూపాయలు,మిశ్రమ బంగారం 44 గ్రా,మిశ్రమ వెండి 004కి 300గ్రాములు, విదేశీ కరెన్సీ 83 నోట్స్, హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ అన్నపూర్ణ ,పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్ దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్,సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్,ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు జయ ప్రకాష్ రెడ్డి ,లింగంపల్లి శ్రీనివాస్ , కాయిత మోహన్ రెడ్డి ,అంజి రెడ్డి ,చిగిరి కొమురయ్య ,పర్యవేక్షకులు శ్రీ రాములు,సురేందర్ మరియు ఆలయఅర్చకులు,సిబ్బంది, పోలీస్ సిబ్బంది , స్వర్ణకారుడు నర్సింహాచారి, ఎస్బిఐ బ్యాంకు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## టీకాల కార్యక్రమాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి పశువైద్యాధికారి

**:- రవీ**

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి, ఆగస్టు 26:**

గొర్రెల, మేకల పెంపకదారులకు మండలంలోని అన్ని గ్రామాల్లో చిడపారుడు,పుర్రు టికాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి ఎం.రవి, అమ్మనబోల్ పశు వైద్యధికారి భార్గవ్ లు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని 26/08/2025 నుండి10/09/2025 వరకు గ్రామాల్లో మూడు బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో చేపడుతున్నామని గొర్రెల, మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మనబోల్,తొండల్ వాయి, బ్రాహ్మణ వెల్లంల గ్రామాలలో 1422 గొర్రెలు,292 మేకలకు టీకాలు వేసినట్లు తెలిపారు.21మంది లబ్ధిదారులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదయ్య ,యం.డీ రియాజ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దుబ్బాక రాంమల్లేష్ జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి ఆగస్టు 26 :**




మాజీ ఉపసర్పంచ్, దుబ్బాక రామ్మల్లేష్ భార్య కళమ్మ బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 362 రోజున అన్నదానం చేశారు, ఈ సందర్భంగాదుబ్బాక కళమ్మ మాట్లాడుతూ. నా భర్త నార్కెట్ పల్లి ప్రజలకు తను గడిపినరోజులు ప్రజల వద్దనే గడిపాడని ఎంతో మందికి సహాయ చేశారన్నారు . అన్నదానం రూపంలో మరోసారి నిరుపేదల ఆకలి రూపంలో వెలిగినందుకు మా కుటుంబం మొత్తానికి ఎంతో సంతోషాన్ని కలిగించిది, మనం స్వచ్ఛంద సంస్థకి ధన్యవాదములు. రాం మల్లేష్ మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటాడు, ఆలా ఉండానికి ప్రతి సంవత్సరం నిరుపేదలకు దానం చేయడం జరుగుతుంది. ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసాడు.ఈ కార్యక్రమంలో తల్లి దుబ్బాక అంజమ్మ,కొడుకు దుబ్బాక అరుణ్,తమ్ముళ్లు మరదళ్లు శ్రీధర్– పావని, నరేష్–రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలకలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి..



**మేడ్చల్ అక్షిత బ్యూరో:**

దుండిగల్ పురపాలకల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారులు అన్నారు. సోమవారం.100 ప్రోగ్రాం లో భాగంగా, మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని పబ్లిక్ టాయిలెట్స్ ను సందర్శించడం జరిగింది, దుండిగల్ మున్సిపాలిటీ ఓడిఎఫ్ పరిధిలో ఉన్నది కావున, బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదు, అందరూ పబ్లిక్, మరియు షీ టాయిలెట్ లనే వాడాలి, బహిరంగ మల మూత్ర విసర్జన చేసినచో వారికి జరిమానా విధించబడునని అందరికి వివరించినారు, అందులో భాగంగా చర్చి గాగిలాపూర్ గవర్నమెంట్ స్కూల్ ప్రాంగణంలో చిన్న పిల్లలతో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డు ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## నెక్కొండ గ్రంథాలయంలో మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**



మానవతామూర్తి మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని వరంగల్ జిల్లా, నెక్కొండ మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత, వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఒక నేరేడు పండ్ల మొక్కను నాటారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారులు, పర్యావరణ ప్రేమికులు సంయుక్తంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పెరుగుతున్న వాతావరణ కాలుష్యం మానవజాతి మనుగడకు పెనుసవాల్‌గా మారింది. దీన్ని నివారించాలంటే పచ్చదనాన్ని పెంచడం ఒక్కటే మార్గం. మనం మొక్కలను నాటి సంరక్షిస్తే, అవి మనల్ని కాపాడుతాయి ,అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో లేదా అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.అనంతరం మదర్ థెరిసా సేవలను స్మరించుకుంటూ, ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. పేద ప్రజల సేవలో తన జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిసా ఆశయాలు, ఆమె అందించిన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.

## నోముల చంద్రమ్మ కుటుంబ సభ్యుల పరామర్శ

**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



**చందంపేట, అక్షిత న్యూస్ :**

చందంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ నోముల మల్లయ్య తల్లి నోముల చంద్రమ్మ ఐదు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంగళవారం చందంపేట మండల కేంద్రంలోని వారి ఇంటి వద్దకు వెళ్లి నోముల చంద్రమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రభుత్వం తరపున వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరట్ల మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మాతంగి వెంకటయ్య, ఏడుపుల గోవిందు,నక్క నరసింహ, ఎండి నజీర్, జరుపుల బద్య నాయక్, ఎడ్ల రాములు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకట కిషన్ రావు బాధ్యతల స్వీకరణ

**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ గా వెంకట కిషన్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో గ్రామాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ,త్వరితగతి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కమిషనర్ ను సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా,జవాబుదారీతనంగా పనిచేస్తానని చెప్పారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ ను పలువురు ఉద్యోగులు పుష్పగుచ్చం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

# ఎంపీపీఎస్ రాయపోల్ పాఠశాల నుండి హకీంపేట్ స్పోర్ట్స్ పాఠశాలకు విద్యార్థిని ఎంపిక

**విద్యార్థిని శ్యామల వందన నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సహించిన పిడి రాజు**

**విద్యార్థినిని, ఆమె తల్లిదండ్రులను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ**

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల నుండి హకీంపేట్ స్పోర్ట్స్ పాఠశాలకు నాలుగో తరగతి చదువుతున్న శ్యామల వందన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అరుణ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ నిర్వహించిన మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలలో ప్రతిభను కనబరిచి హకీంపేట్ స్పోర్ట్స్ పాఠశాలకు తమ పాఠశాల నుండి ఎంపిక కావడం తమకు ఎంతగానో గర్వంగా ఉందని, అదేవిధంగా విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ చదువుతోపాటు ఆటలలో రాణించాలని ఆమె అన్నారు. వందన నైపుణ్యాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ పిడి రాజు గుర్తించి, ఎంతో ప్రోత్సహించినారు. వారికి పాఠశాల యాజమాన్యం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ శ్యామల వందనను , తల్లిదండ్రులను శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, గోవర్ధన్, అనూష, పిడి రాజు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ ఆఫీస్ తరలింపును వ్యతిరేకిస్తూ మంచిరెడ్డి కిషన్ రెడ్డి వినతి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ప్రజలకు 01-06-1969 నుండి అందుబాటులో ఉన్న సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను మహేశ్వరం నియోజకవర్గంలోని మంఖాల్ కు తరలించే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుందని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రోజు వినతి పత్రం సమర్పించారు. ప్రజల వద్దకే పాలన తీసుకొస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిర్మాణం మొదలుపెట్టిన భవనాన్ని పూర్తి చేయకుండా, ఉన్న కార్యాలయాలను నియోజకవర్గం నుండి తరలిస్తే నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా, ఉపాధి అవకాశాలు కోల్పోతామని కలెక్టర్ కి సవివరంగా తెలిపి ఈ నిర్ణయాన్ని తక్షణమే ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు, జేర్కొని రాజు, ఆదిపట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు జంగయ్య, కర్నాటి రమేష్, పాశ్చ భాష, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పూజించండి

**పర్యావరణాన్ని కాపాడండి**

**ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్**

**నార్కట్ పల్లి,అక్షిత ప్రతినిధి, ఆగస్టు 26:-**



వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని ఎస్ఐ దగ్గుల. క్రాంతి కుమార్ కోరారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న కందగట్ల శ్రీనివాస్ ప్రొఫెషనల్ కొరియర్ ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల ను ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్వాయి భాస్కరరావు, గర్దాసు వెంకటేశ్వర్లు, సంపత్, గట్టు అశోక్, అన్నపూర్ణ, యాదగిరి, పసునూరి శ్రీనివాస్, బండారు శ్రీనివాసులు, దేవరశెట్టి నారాయణ, బాసెట్టి శ్రీనివాసులు, బిళ్ళ గండి శ్రీకాంత్, సంపత్, ఇడుపుల భిక్షమయ్య, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మార్వో సురేందర్ రెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా మంగళవారం రోజున మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది. తాసిల్దార్ మాట్లాడుతూ మట్టి విగ్రహాల వలన పర్యావరణానికి ఎలాంటి హాని తలపెట్టదని ఎమ్మార్వో సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మట్టి విగ్రహాలను మండల ప్రజలకు పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరు పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టి విగ్రహాలను ఇంటికి తీసుకెళ్లి వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని అధికారులు సూచించారు. రసాయనాల మిశ్రమంతో తయారయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరమని, కాబట్టి మట్టి విగ్రహాలనే వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన చేస్తుంది

**నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి ఆగస్టు 26:**



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో యూరియా సరఫరా లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రైతుల పక్షాన నిలబడినిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.యూరియా కోసం రైతుల ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కేంద్రం యూరియా సరఫరా లో నిర్లక్ష్యం వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా నిల్వలు లేవని చేతుల చేయడం, కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన కొనసాగిస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ప్రజలను మోసం చేస్తూ, గద్దెనికి కూర్చున్నదని, రైతులు లైన్లో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెస్తామన్నట్టే తెచ్చి చూపిస్తుం దన్నారు. సోమవారం యూరియా కోసం లైన్ లో నిలబడి చెప్పులు పెట్టే దుర్మార్గపు పాలన తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతున్నారన్నారు. ఒక మంత్రి యూరియా కొరత లేదని చెబుతుంటే మరో మంత్రి నిల్వలు లేవని ఒప్పుకుంటున్నారన్నారు. ఈ గందరగోళం వల్ల రైతుల రోడ్లపై పడుతున్నారంటే ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యం అని, రైతులు ఇబ్బందులు పడుతుంటే సీఎంకు అస్సలు స్పందన లేదా అని, రైతుల సమస్యలపై ఒక మాట కూడా మాట్లాడకపోవడం దారుణం అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం లో ఒక రైతు కూడా యూరియా కొరత లేదని, 24 గంటలు కరెంటు ఇచ్చి రైతుల పండుగ నిలిచిన ఘనత బి ఆర్ యస్ ప్రభుత్వానిదే అన్నారు. అధికారులు, మంత్రులు వెంటనే స్పందించి యూరియా కోసం ప్రత్యన్మయ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, యానాల అశోక్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్ యాదవ్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, కర్నాటి ఉపేందర్, ఎడమ మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

# మత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలి

**హుస్నాబాద్ ఏసిపి సదానందం**

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**




వినాయక చవితి/ మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా హిందూ పెద్దలు, ముస్లిం పెద్దలతో చేర్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించిన హుస్నాబాద్ ఎసిపి సదానందం, చేర్యాల సిఐ శ్రీను. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వినాయక చవితి మరియు మిలాద్-ఉన్-నబి పండుగలను మత సామరస్యంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. కుల మతాల భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని, అన్ని మజీదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హైదరాబాదులో మిలాద్ ఉన్ నబీ ఏరోజు జరుపుకుంటున్నారో ఆరోజు కూడా చేర్యాల పట్టణంలో జరుపుకోవాలని తెలిపారు. మరియు ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ సమావేశంలో చేర్యాల ఎస్ఐ నవీన్, విశ్వ హిందూ పర్శత్ మండల అధ్యక్షులు అయిత సంపత్, కార్యకర్త తోడుపునూరి జగదీశ్వర్, కర్క తిరుపతి రెడ్డి, సంజీవులు, సిద్దులు, రాకేష్, జామియా మజీద్ కమిటీ కార్యదర్శి ఎండి ఆదిల్, మాజీ అధ్యక్షుడు ఎండి.బడే మియా, ఎండి వాహీద్, ఎండి తహర్, యువకులు, పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్వీయ అభ్యాసనానికి టీఎల్ఎం ఎంతో దోహదపడుతుంది

**నాగారం తహశీల్దార్ హరి కిషోర్ శర్మ**

**నాగారం అక్షిత న్యూస్ :**



విద్యార్థుల స్వీయ అభ్యాసనానికి బోధనోపకరణాలు (టీఎల్ఎం) ఎంతో దోహదపడుతాయని స్థానిక తహశీల్దార్ హరికిషోర్ శర్మ అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల మండల స్థాయి టీఎల్ఎం మేళను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయునికి బోధన సులభతరం చేస్తూ విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు బోధనోపకరణాలు ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు. బోధనోపకరణ సామాగ్రిని ఉపయోగించి చేసే బోధన గుణాత్మకంగా ఉంటుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో టీఎల్ఎంను ఉపయోగించి బోధన చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణిత ప్రక్రియలు వచ్చేలా ఉపాధ్యాయులు కషి చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రదర్శించిన టీఎల్ఎం సామాగ్రిని ఆసక్తిగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. మారయ్య, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, కాంప్లెక్స్ హెచ్ఎంలు జ్ఞానేశ్వరచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, న్యాయనిర్ణేతలుగా ప్రధానో పాధ్యాయులు విష్ణుమూర్తి, బుర్హానొద్దీన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రబాబు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎండీ శిరీన్,

ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగపల్లి నుండి మంచాల మండలం వరకు ఉన్న రోడ్డు పనులు వెంటనే ప్రారంబించాలి

**సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు**

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



సిపిఎం కాగజ్ ఘాట్ శాఖ ఆధ్వర్యంలో ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణం చేయాలని గ్రామం లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సంక్షేన్ అయినా రోడ్డు ఇప్పటి వరకు పూర్తి చేయక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ మధ్య కాలం లో వర్షాలు పడుతుండాటంతో రోడ్డు మధ్యలో వర్షం నీరు నిలవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.ఒక వైపు ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అని చెప్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పనులు చెయ్యడం లేదు పేద ప్రజల భూములను ప్రయివేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండ ప్రజలకే ఇవ్వాలని సోమవారం అనాజ్ పూర్ గ్రామం లో జరిగిన కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభం చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందుకూరి యాదగిరి, నాయకులు కందుకూరి నగేష్, దూసరి యాదయ్య, బిక్షపతి, దానయ్య,భరత్, కృష్ణ, రాజు, రంజిత్, మణి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పంపిణీ

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం “మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం” అనే నినాదంతో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు స్వయంగా పాల్గొని ప్రజలకు మట్టి గణపతులను అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రసాయన పదార్థాలతో తయారైన ప్రతిమల వల్ల నీటి వనరులు కలుషితం అవుతాయని, అందుకే మట్టి గణపతుల వాడకం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, వనపర్తి పట్టణ ప్రజలు పాల్గొని మట్టి గణపతి ప్రతిమలను స్వీకరించారు.

# సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మట్టా దంపతులు

**సత్తుపల్లి,అక్షిత న్యూస్ :**



ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సోదర భావంతో సామరస్య వాతావరణంలో శాంతియుతంగా పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా వినాయక చవితి పండుగ జరుపుకోవాలని, గణపతి నవరాత్రులలో జరుపబడే పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,ఆ గణనాథుని చల్లని ఆశీస్సులు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అలాగే దేశ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామన్నారు...

# బొలెరో డి పిట్ల అక్షర మృతి



**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**

కొండమల్లేపల్లి మండలంలోని బాపూజీ నగర్ గ్రామానికి చెందిన పీట్ల అక్షర తండ్రి రాజా వయసు మూడున్నర సంవత్సరములు అను ఈమె స్కూలుకు వెళ్లడానికి తన నాన్నమ్మ తో కలిసి తన గ్రామంలోని ఇంటి నుంచి 167 రోడ్డు ప్రక్కన నిలబడగా దేవరకొండ నుండి కొండమల్లే పల్లి వైపు వెళుతున్న ఒక బొలెరో వాహనం నెంబర్ 4578 ను నడుపు డ్రైవర్ నిరంజన్ గ్రామం పీఏ పల్లి తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి రోడ్డు పక్కన నిలుచుని ఉన్న పీట్ల అక్షరకు బలంగా ఢీకొట్టగా తలకు బలమైన రక్తం గాయం అవ్వగా చికిత్స గురించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినది అని మృతురాలు తండ్రి పీట్ల రాజా తండ్రి చిన్న వెంకులు తెలియజేశారు. చిన్న వెంకులు బాపూజీ నగర్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ తెలియజేశారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

2


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 27 | ఆగస్టు | 2025 | పేజీలు: 08






నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులను ఈ డిసెంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీరు, రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్యం తదితర అంశాలపై మున్సిపల్, ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# తాగునీటి పనులు పూర్తి చేయాలి

## ఎస్ డిఎఫ్ ద్వారా 109 కోట్లతో చేపట్టిన పనులను 3 నెలల్లో పూర్తి చేయాలి



### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులను ఈ డిసెంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీరు, రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్యం తదితర అంశాలపై మున్సిపల్, ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో అమృత్ పథకం కింద సుమారు 56 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు డిసెంబర్ లోగా పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించాలని ఆదేశించారు. అలాగే తాగునీటి ట్యాంకులకు ..మిగతా 2లో



## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పునరాలోచన చేయాలి

పోరాటాలతోనే సమస్యకు పరిష్కారం

వివక్షతకు తెరదించండి

ఐజేయు నగర సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ



**ఖమ్మం, అక్షిత బ్యూరో :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై పునరాలోచన చేయాలని, బ్యూరోక్రసి చట్టసభల ప్రతినిధులతో జర్నలిస్టులను సరిపోల్చటం సరి కాదనీ సమస్యకు పరిష్కారం పోరాటాలతోనే సాధ్యమవు తుందని ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ సమావేశం మంగళవారం స్థానిక జడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. యూనియన్ నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్ నారాయణ మాట్లాడుతూ మీడియా రంగంలో వచ్చిన మార్పులు కొన్నింటిని హవ్వానిస్తూనే జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, కనీస వేతన అమలు తదితర విషయాలపై యూనియన్ నేతత్వంలో ఆందోళనలు చేపట్టక తప్పదన్నారు. నివాస స్థలాల పట్ల పాలకులు సరైన ..మిగతా 2లో



## పెన్షన్ల పెంపునకు పోరు

మాటిచ్చారు.. అమలేది?

రెండేళ్లయినా హామీకి దిక్కులేదు

మంద కృష్ణ మాదిగ

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి :** ఎన్నికల్లో వితంతువులు, వృద్ధుల పెన్షను పెంచేందుకు ఇచ్చిన హామీకి మోక్షం లేదు. రెండేళ్లు గడిచింది. ఇచ్చిన హామీ నెరవేర్చాలని పోరు చేస్తేనే ఫలితం సాధ్యమని ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం చందానగర్ జిహెచ్ఎంసి మున్సిపాలిటీ పరిధిలోని కళ్యాణ మండపంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ సన్నహాక సదస్సు జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ..మిగతా 2లో



ప్రతి సోమవారం మీ ఖాతాల్లో

## డబ్బులు జమ

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలి

కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి సోమవారం మీ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. నాగిరెడ్డి పల్లిలో ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎంత మేర నిర్మాణ పనులు జరిగాయని, నిర్మాణపు పనులు జరిగినంతవరకు లబ్దిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా ? అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్త 15 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయా అన్ని కూడా లెంటల్ వరకు పనులు జరుగుతున్నాయని ..మిగతా 2లో

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణ ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణి చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద ధ్వని కాలుష్యం లేకుండా చూడాలని, ప్రతి రోజు పారిశుద్ధ్యం, వీధిదీపాలు నిర్వహణ చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుటకు సహకరించాలని కోరారు. పట్టణంలో సుమారు 4,000 మట్టి విగ్రహాలు పంపిణి చేస్తున్నట్టు మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ వార్డు ఇంచార్జిలు పి. శరత్, ఉబ్బపల్లి కాశయ్య, జి. జానకిరాంరెడ్డి, యాదగిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, మెప్మా టిఎంసి పి.బక్కయ్య, సిఒ వెంకటేశ్వర్లు, పార్వతిలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపునకు పోరు



**మొదటి పేజీ తరువాయి...**

మోసం చేసిన కాంగ్రెస్, రేవంత్ రెడ్డిని నిలదీయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 9 2025 న చలో హైదరాబాద్ లో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు. వికలాంగులకు 4వేల నుండి 6వేలు , వితంతువులకు 2వేల నుండి 4వేలు, వృద్ధులకు 2వేల నుండి 4వేలు ఇవ్వనున్నట్లు మాట ఇచ్చినాడు కానీ నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు.

వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచుడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న రేవంత్ రెడ్డిని గద్దె దించుడా అనే డిమాండ్ తో కార్యక్రమం పెట్టడం జరిగింది. దానిలో భాగంగా ఈ సన్నాహక సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికలాంగులు, వితంతుల, వృద్ధుల గురించి వారి స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. వచ్చేనెల సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ అనేక కార్యక్రమంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. మీ నియోజకవర్గం నుండి ప్రతి ఒక్కరు వికలాంగులు, వితంతువులు అందరూ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పట్టణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఎం.అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫకీర్ సాబ్ , దివ్యాంగుల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నంది నాగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గణేష్ మాదిగ, యాదగిరి మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, బేడ బుడగ జంగం జన సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పత్తి బసవ శివ, ఓంకార్ నగర్ కాలనీ మియాపూర్ బస్తీవాసులు బస్తీ యూత్ నాయకుడు కళ్లెం రాజేష్, కళ్లెం చంద్రయ్య, ఇస్సాకు, కృష్ణ సిరిగిరి చంద్రప్ప ,వృద్ధులు వితంతువులు గరుడ అంజనమ్మ ,గరుడ మల్లమ్మ, మొక్కులోడు మీనాక్షి , మొకలోడు అమ్మమ్మ, పూసలోల కళ్యాణి , మోకలోడు శాంతి ,నిర్మల, అంజమ్మ, మానెమ్మ , పుష్పారాణి, వడ్డే తయారమ్మ నారాయణ, ఇంద్రమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పనులు పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**



సోర్స్ నుండి నీరు అందించేందుకుగాను అవసరమయ్యే అదనపు నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ మున్సిపాలిటీలో 109 కోట్ల రూపాయల ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, మురికి కాలువల పనులను 3 నెలల్లో పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులతో చెప్పారు. ఒకవేళ నిధులు సరిపోనట్లయితే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే రాత్రి ,పగలు పనులు నిర్వహించి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇకపై ఈ పనులపై ప్రతి మంగళవారం తాను సమీక్షిస్తానని మంత్రి తెలిపారు.చందనపల్లి బయోమైనింగ్ డంపింగ్ యార్డ్ ను త్వరితగతిన శుభ్రం చేయించాలని ఆదేశించారు.

నల్గొండ మున్సిపలిటీ లోని అన్ని గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంట్లో యజమానితో పాటు, కిరాయిదారుకు వేరువేరుగా తడి చెత్త, పొడి చెత్త బుట్టలను సరఫరా చేయాలని, ఇందుకుగాను ఎక్కువ చెత్తబుట్టలను కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. వార్డుల వారిగా వార్డు అధికారులు ఇంటి నెంబర్ రాసి చెత్తబుట్టలను సరఫరా చేయాలని చెప్పారు.



అంతకుముందు మంత్రి మున్సిపాలిటీలో ఆయా విభాగాలను తనిఖీ చేశారు

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ సూపరింటిండెంట్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డిఇ లు కార్తీక్, అశోక్ ,శ్రీధర్ రెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, అసిం బాబా, ఏసీపీ కృష్ణవేణి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పునరాలోచన చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**



రీతిలో స్పందించడం లేదని పంపిణీ చేసే అవకాశం ఉన్న చోట కూడా మోకాలు అడ్డున్నారన్నారనీ, నివాస స్థలాల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టులకు సంబంధించి విద్య, వైద్యానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని హెల్త్ కార్డులు పనిచేయక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ వైద్యం అందించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని అందుకు సిద్ధం కావాలని రామ్ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం వేణుగోపాలరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్ రావు, మహేందర్, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు. జిల్లా కోశాధికారి జనతా శివానందనగర కార్యదర్శి జనార్ధన చారి, కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామా పురుషోత్తం, శ్రీనివాసరావు కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పుసులూరి సత్యనారాయణ, అప్పారావు, ఖమ్మం టీవీ శ్రీనివాస్, రజిని కుమార్ రెడ్డి, మేడి రమేషు, ఉదయ్ భాస్కర్, సింగం జనార్ధన్, రవి, భాను, ప్రకాష్, నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మీ ఖాతాల్లో డబ్బులు జమ





**మొదటి పేజీ తరువాయి...**

వివరించారు. ఇప్పటి వరకు 15 ఇండ్లకు సంబంధించి వారి అందరికీ అకౌంట్లోకి డబ్బులు వచ్చాయ అని తెలిపారు. లబ్ధిదారులు అందరూ కూడా ఇండ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డబ్బులు మీ ఖాతాల్లో ప్రతి సోమవారం జమ అవుతాయ అని తెలిపారు. గ్రామంలో ఎవరు అయినా ఇందిరమ్మ ఇండ్ల ఇప్పిస్తాం వెంటనే డబ్బులు వేయిస్తాం అని డబ్బులు అడిగితే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలి అన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత స్వేచ్ఛకు షీటీం

**ఎఎస్ఐ తబిత**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం 2014 అక్టోబర్ 24న తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశిష్టమైన పథకం షీ–టీం అని, దీనిని బాలికలు, మహిళలు తమ భద్రత కొరకు ఉపయోగించు కోవాలని షీ టీం ఏఎస్ఐ తబిత పిలుపునిచ్చారు. కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీ టీం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ సివిల్ డ్రెస్‌లో పనిచేసే పోలీసులతో టీమ్ ఉంటుందని, వీరు 24 గంటలు అందు బాటులో ఉంటారని, మహిళలు తమ స్వేచ్ఛ, గౌరవానికి భంగం కలుగుతున్నప్పుడు 100, 8712670235 నల్గొండ ఫోన్ నంబర్ల ద్వారా, వాట్సాప్ ద్వారా వీరిని సంప్రదించవచ్చని ఆమె తెలిపారు. తెలంగాణ పోలీస్ విభాగం ఏర్పరచిన ప్రత్యేక బృందం రోడ్డుమీద, బస్సులలో, పబ్లిక్ ప్లేసులలో మహిళలపై వేధింపులను అరికట్టేందుకు నిరంతరం అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జునరెడ్డి మాట్లాడుతూ పోలీసుల నిఘా, ట్యాబ్‌లు, మొబైల్ ద్వారా రికార్డింగ్, సిసి కెమెరా మొదలైన వాటి ఆధారంగా నేరగాళ్లను ఈ బృందం గుర్తిస్తుందని, మహిళలు ఫిర్యాదు చేయకపోయినా, వారు స్వయంగా నేరగాళ్లను గుర్తించి చర్యలు తీసుకుంటుందని, మహిళల భద్రత ప్రతిఒక్కరి బాధ్యతని, మంచి సమాజం కోసం మనందరం కలిసి పనిచేయాలని సూచించారు.



కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ షరీఫ్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** వినాయక చవితి పర్వదినాన్నీ పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేయడం ప్రశంసనీయమని మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ అపార్ట్ మెంట్ లలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మిరియాల ప్రీతం తమ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహిస్తారనీ తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వాళ్ళమవుతామని భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని పేర్కొన్నారు. పిఓపి వినాయక విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా వ్యాప్తి చెందుతుందని మట్టి విగ్రహాలని అందరూ పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారా శ్రీను, రాము, కొంచ శివరాజ్ ముదిరాజ్, నరేష్ చారి, వివేక్, నిష్కల్ తదితరులు పాల్గొన్నారు.

---

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

## మట్టితో తయారు చేసిన విగ్రహాలను పంపిణీ చేసిన తహశీల్దార్ సి.లాల్ బహుదూర్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** పర్యావరణాని కి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని తహశీల్దార్ సి.లాల్ బహుదూర్ కోరారు. రామన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయ అవరణంలో యజ్ఞ ఫౌండేషన్ అధ్వర్యంలో 108 మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహశీల్దార్ సి.లాల్ బహుదూర్ చేతుల మీదుగా ప్రారంభించి, పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచి పర్యావరణం కాపాడటంలో తమ వంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టినా వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సంస్థ అధ్యక్షులు పాలెం వెంకటేష్ అధ్వర్యంలో ప్రతినిధులు మహేందర్ కుమార్, హరినాథ్, ఉదయ్ కిరణ్ , సాయి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి



**వరంగల్, అక్షిత బ్యూరో:** వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డాక్టర్ గడ్డం కృష్ణయ్య తెలియజేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ టీచర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా మాట్లాడుతూ ఒక బుద్ధి జీవుల సమూహంగా దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ గా కృషి చేస్తామని తెలియజేసినారు. దేశంలో రాష్ట్రంలో వివిధ విద్యాసంస్థలలో వెనుకబడిన తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి వాటి పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఒక బలమైన అసోసియేషన్ గా భవిష్యత్తులో పనిచేస్తామని తెలియజేసినారు. 44 మంది కార్యవర్గంతో కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ టీచర్స్ అసోసియేషన్ ని ఏర్పాటు చేశాం ఆగస్టు 30 శనివారం నాడు మానవీయ శాస్త్రాల భవనంలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ తండు నాగయ్య ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బ్రహ్మయ్య, ట్రెజరర్ గా డాక్టర్ బి సతీష్, ఇతర కార్యవర్గ సభ్యులుగా వివిధ హెూదాలలో డాక్టర్ రాధిక డాక్టర్ సునీత డాక్టర్ కవిత డాక్టర్ విజయకుమార్ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ డాక్టర్ బూర శ్రీధర్ డాక్టర్ శ్యాంసుందరా చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కార్యవర్గానికి కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ డాక్టర్ చిర్రా రాజు గౌడ్ బీసీ సెల్ మాజీ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్ బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి వినాయక చవితి శుభాకాంక్షలు..

## టీడీపీ శేరిలింగంపల్లి నాయకులు యం.ఆర్.కే చౌదరీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలకి తెలుగు దేశం పార్టీ నాయకులు యం.ఆర్. కే చౌదరీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకి, పాత్రికేయ మిత్రుల కి,అధికారులకు, అనధికారులకు, ప్రజా ప్రతినిధులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించాలని ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలనీ ఆశిస్తూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సామూహిక, సామరస్య వాతావరణం లో జరుపుకునే ఈ అపూర్వమైన చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

## డివైఎఫ్ఐ మండల కమిటి ఎన్నిక



**తల్లాడ, అక్షిత న్యూస్ :** సీపీఎం పార్టీ అనుబంధ యువజన సంఘమైన భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఖమ్మంజిల్లా తల్లాడ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా జిల్లా నేత సత్తెనపల్లి నరేష్ వ్యవహరించారు.అధ్యక కార్యదర్శులుగా కొత్తపల్లి మహేష్,వంగూరి సుందరరావు లను వారితో పాటు మరో 16 మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నట్లు నరేష్ మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారికి సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థి యువజన సమస్యలపై అధ్యయనం చేసి పోరాటాలు చేయాలని సీపీఎం,డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు అండగా ఉంటాయని తెలిపారు.

## గణనాథునికి తొమ్మిది రోజులే పూజలు



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** వినాయక చవితి ఈ రోజు బుదవారం నాడు ప్రారంభం అయి తొమ్మిది రోజులు సెప్టెంబర్ 4 గురువారం వరకు నవరాత్రుల పూజల జరుపుకోవలని ఇందులో మార్పు ఉండదాని ఖాతా గుట్ట అంజు శర్మ తెలిపారు. 07 సెప్టెంబర్ ఆదివారం రాత్రి 9:30 దగ్గర నుంచి చంద్రగ్రహణం ఉన్నందున ఈ సంవత్సరం 11 రోజులు చేస్తాం,13 రోజులు పూజలు, భజనలు చేస్తాం అని భక్తులు అన్న అది వీలు కాదు అని ఎందువలన అంటే గ్రహణం ఉన్నప్పుడు మనం ఏర్పాట్లు చేసిన గణపతి పీఠాలు గ్రహణనీకిముందే ఉద్వాసన నిమర్జన కార్యక్రమాలు రావాలి ఇది గమనించి మండలంలోని గణపతి భక్తులు, గణపతి మండపాలు యొక్కకమిటీ వాళ్లకి తెలియజేసారు.

## వసూళ్లకు పాల్పడిన రికార్డు అసిస్టెంట్ సస్పెండ్ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** మోత్కూరు తహశీల్దార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రికార్డు అసిస్టెంట్ చరణ్ రాజ్ కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆర్డీవో మండల కార్యాలయాన్ని సందర్శించి, బాధితుల వాంగ్మూలాలు సేకరించారు. పూర్తి నివేదికను కలెక్టర్ సమర్పించారు. ఆ నివేదిక పరిశీలన అనంతరం చరణ్ రాజ్ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు నిర్ధారించి ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

# ఆన్‌లైన్‌లో బాలలపై జరుగుతున్న లైంగిక దోపిడి అరికట్టాలి

### చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఇండియ,నేపాల్ ప్రోగ్రాం మేనేజర్ శుభ్రత్ పాండే









**వరంగల్, అక్షిత బ్యూరో:** మంగళవారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎన్జీవోలతో జరుగుతున్న రెండు రోజుల ముగింపు సమావేశాల్లో భాగంగా చిల్డ్రన్ ఫౌండేషన్ ఇండియా భారత్, నేపాల్ దేశాల మేనేజర్ సుబ్రత్ పాండే మాట్లాడుతూ పిల్లలపైన అనేక వేధింపులు దాడులు ఆన్లైన్ మాధ్యమం గా జరుగుతున్నాయని ఈ ఆన్లైన్ మాధ్యమాలు సోషల్ మీడియా, ఇంటర్నెట్, వెబ్ సైట్ల ద్వారా మరియు ఏఐ టెక్నాలజీ నీ దుర్వినియోగపరుస్తూ దీని ద్వారా పిల్లలను వేధించడం, హింసకు గురి చేయడం తర్వాత పిల్లలను లైంగిక దాడులకు గురి చేయడం అనేది జరుగుతుందని దీనిని నిరోధించడానికి భారత ప్రభుత్వము ,పోలీస్ శాఖ అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకా పిల్లలపైన లైంగిక దాడులు జరుగుతున్నాయని అయితే సమాజంలో దీనిపైన అవగాహన కలిగించడానికి, పిల్లలకు ,తల్లిదండ్రులకు సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు ఆన్లైన్ వే నిప్పుల నుంచి పిల్లల్ని రక్షించడానికి సరైన అవగాహన కార్యక్రమాలు రూపొందించుటలో రాష్ట్రస్థాయిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతగానో ఉందని సూచించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 60 ఎన్జీవోస్ ని కలుపుకొని బాలల పైన జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా పనిచేయాలని రాష్ట్రస్థాయి కన్సల్టేషన్ నిర్ణయం చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ శ్రామిక వికాస కేంద్రం నాగర్ కర్నూల్ డైరెక్టర్ లక్ష్మణరావు సాధన సంస్థ డైరెక్టర్ మురళి తదితరులతోపాటు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు రిషి ,జెనీఫర్ తదితరులతోపాటు 45 ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా రెండు రోజుల వర్క్ షాపు లో భాగంగా రూపొందించిన కార్యచరణ ప్రణాళికను స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పాలడుగుల సురేందర్ సిరి ఎన్జీవో డైరెక్టర్ డాక్టర్ సుధాకర్, సేవ వెల్ఫేర్ సొసైటీ ఐత ఉష భాస్కర్ తో పాటు ఎంపిక చేయబడ్డ సంస్థల ప్రతినిధులు వారి కార్యాచరణ తెలియజేశారు

## వరద కాల్వ నిర్మించాలి

### సిపిఎం ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** రామన్నపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించిన సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు.కార్యదర్శి మునుకుంట్ల.లెనిన్. మాట్లాడుతూ సాకలి కుంట నుండి హాస్పటల్ వరకు వరద కాలువ నిర్మించాలని. నేతాజీ క్లబ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని. అన్ని వార్డుల్లో చేతిపంపు బోర్లను పునరుద్ధరించాలని. పద్మశాలి కాలనీ లో మంచినీటి సమస్య పరిష్కరించాలని. మోకాళ్ళ సోమయ్య ఇంటి వద్ద మోరిని నిర్మించాలని. సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కరించి పందుల బెడద లేకుండా. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు. భావనల పెల్లి బాలరాజు . గొరిగే సోములు తరిగొప్పుల వెంకటరెడ్డి పల్లె లింగస్వామి సల్ల చిన్న రాజు నకిరేకంటి సురేష్.యటవిష్ణు దేవయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా సమస్యలపై 30న జరిగే సిపిఎం ధర్నాను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య





**రామన్నపేట అక్షిత ప్రతినిధి** రామన్నపేట మండల వ్యాప్త ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఆగస్టు 30న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండల వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యల పేరుకుపోయాయని అన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని, అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారై ప్రమాదాలకు కారణమవుతున్నాయని, ప్రధానమైన రూట్లలో బస్సు సౌకర్యం లేక విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని అన్నారు. పనుల జాతర సందర్భంగా ఉపాధిహామీ ద్వారా విడుదలైన నిధులను తక్షణం అవసరం ఉన్న ప్రధాన ప్రజా సమస్యలకు కేటాయించి పనులు పూర్తి చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోమలు, నాగటి ఉపేందర్,వేముల సైదులు,ఎండీ రషీద్,బోడిగే రజిత, తొలుపునూరి శ్రీనివాస్,అవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి.**

**పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి.**

**అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించవచ్చు.**





వరంగల్, అక్షిత బ్యూరో: ఎంజీఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓ పి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు.

ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికనుగుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆసుపత్రులు అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అవమానించిన బీఆర్ఎస్...

**పెద్ది ధర్నా కేవలం రాజకీయ లాభం కోసమే: కాంగ్రెస్ నాయకులు**



నర్సంపేట, అక్షిత ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యూరియా కొరతపై చేస్తున్న ధర్నా కేవలం తన రాజకీయ ఉనికిని నిలబెట్టుకోవడానికి చేసే ప్రయత్నమేనని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆరోపించారు. నెక్కొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డారని, ఆ సమయంలో ఒక రైతు చనిపోయిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేశారు. అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆ దుర్ఘటనను సినిమా థియేటర్ల క్యూలైన్లతో పోల్చి రైతులను అవమానించారని వారు మండిపడ్డారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆ చేదు జ్ఞాపకాలను మర్చిపోయినా, రైతులు మాత్రం మర్చిపోలేరని వారు స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉందని, దీనిని పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో తన పట్టు కోల్పోతున్నారనే భయంతోనే పెద్ది ఇలాంటి ధర్నాలు చేస్తున్నారని, రైతుల సమస్యల గురించి మాట్లాడటం ఆయన వ్యక్తిగత లాభం కోసమేనని వారు అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఈ సమస్యపై మాట్లాడకుండా, కేవలం రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని వారు పేర్కొన్నారు.

అలాగే, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులపై పెద్ది సుదర్శన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తిప్పికొట్టారు. గతంలో పెద్ది తన సీడీఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయలేదని, కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న దొంతి మాధవ రెడ్డి చంద్రుగొండ-బంజరుపల్లి, పత్తిపాక-సాయిరెడ్డిపల్లి రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చి పూర్తి చేశారని వారు గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా కట్టని ప్రభుత్వం ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు కడుతుంటే డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం విచిత్రంగా ఉందని వారు అన్నారు. అంతేకాకుండా, పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని బీఆర్ఎస్ ఘనతను వారు ప్రస్తావించారు. ఇలాగే తప్పుడు ఆరోపణలు చేస్తూ ఉంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే పెద్ది సుదర్శన్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

ఈ సమావేశంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను ప్రకాష్, మండల కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, లైసెట్టి వినయ్, తండా కాంగ్రెస్ నాయకులు భానోత్ శ్రీకాంత్, చాగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా ఆవశ్యకతను రైతులకు వివరిస్తున్న వ్యవసాయ అధికారులు



చింతలపాలెం అక్షిత ప్రతినిధి సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో సహకార సంఘం లోని రైతులు యూరియా కోసం గంటల కొద్ది నిరీక్షించడంతో సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతుల అభ్యర్థన మేరకు చింతలపాలెం అగ్రికల్చర్ ఆఫీసర్ శశాంక్ చొరవతో రైతులకు పాస్ బుక్, ఆధార్ కార్డు ఆధారంగా కట్టలు పంపిణీ చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భవిష్యత్తులో యూరియా వినియోగం పూర్తిగా తగ్గించాలని వాటికి ప్రత్యామ్నాయంగా న్యానో యూరియా ,నానో డిఏపి రావటం జరిగిందని, వీటిని మొక్కలపై పిచికారి చేయటం వల్ల నేరుగా మొక్క ఆకుల ద్వారా వేరు వ్యవస్థకు అందించబడుతుందని , అధిక మందు కట్టలు వాడటం వలన భూసారం తగ్గిపోయి భవిష్యత్తులో పంటలు పండకుండా పోతాయని వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధికారులు, రైతులు పాల్గొనడం జరిగింది

## గంగారం దళితవాడలో ఇందిరమ్మ ఇండ్లు,డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి



సత్తుపల్లి ,అక్షిత న్యూస్ : ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామం పాత దళిత వాడలో అర్హులైన పేదవాళ్ళు వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, డ్రైనేజీలు నిర్మించాలని సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గంగారం సీపీఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మంగళవారం దళిత కాలనీలో సమస్యలపై అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన వారి పేర్లు అధికారులు విడుదల చేసిన లిస్ట్ లో వచ్చినా ఇందిరమ్మఇండ్లు ఇవ్వలేదన్నారు.ఈ కాలనీలో 16 మంది అర్హులైన వారు ఉన్నారని అయినా ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో కూడా ఈ దళిత కాలనీ వారికి ఇండ్లు ఇవ్వలేదు, తాటాకులు, రేకుల ఇండ్లలో ఉంటున్నారు వర్షం వస్తే కురుస్తున్నాయన్నారు. ఇండ్లపై పరదాలు కప్పుకొని నివాసం ఉంటున్నారు అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారందరికీ రెండో విడతలోనైనా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉన్నందున పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. డ్రైనేజీలు లేక నీరు ఇళ్లలోకి వస్తుందన్నారు. నీరు నిలవ ఉండకుండా పేరుకుపోయిన మురికిని తొలగించాలన్నారు. దోమల మందులు పిచికారి చేయాలని, ప్రజలు వ్యాధుల బారిన పడి అనారోగ్యం పాలు కాకుండా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి రఘు,కావూరి వెంకటేశ్వరరావు,కువ్వారపు నాగరాజు, రాంబాబు, నాగశేషు, ప్రమీల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు క్రిష్ణవేణి విద్యార్థుల ఎంపిక



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కబడ్డీలో అండర్ 17 విభాగంలో బి. చైత్ర, కె. వర్షిత , కె.శివ, పి. అక్షయ్, ఎస్. చరణ్, సి హెచ్ సందీప్ , ఖో ఖో విభాగంలో పి.భానుప్రకాష్, కె .శివ, వాలీబాల్ విభాగంలో ఎన్ అనుశ్రీ, అండర్ 14 కబడ్డీ విభాగంలో ఇ. శ్రీవిద్య, పి. నిశిత, బి.శశాంక్, ఎన్.వరుణ్, పి.మత్స్యగిరి, ఖో ఖో విభాగంలో మత్స్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, అందుకు ప్రోత్సహించినా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం . ప్రవీణ్ కుమార్ ను, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## మట్టి విగ్రహాలనే పూజించాలి

**పర్యావరణాన్ని కాపాడాలి**

**మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ**

**బాబుజి**



**కోదాడ అక్షిత ప్రతినిధి** మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నివాసంలో 500 మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు పట్టణంలో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు అన్ని జాగ్రత్తలు పాటించి పూజలు జరుపుకోవాలని అన్నారు అదేవిధంగా ప్లాస్ట ఆఫ్ ప్యారిస్ తో రంగురంగుల రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కలుషితమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని కనుక మట్టి తో తయారు చేసిన విగ్రహాలనే వాడాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ టిపిరిశెట్టి రాజు కాజా గౌడ్ ఒంటి పులి రమా శ్రీనివాస్ ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు లైటింగ్ ప్రసాద్ నెమ్మాది దేవమణి ప్రకాష్ బాబు మేకపోతుల సత్యనారాయణ గంధం పాండు ఆర్ వెంకటేశ్వరరావు గోల్డ్ షాప్ రమేష్ పారా వెంకటేశ్వరరావు మల్లు నాగిరెడ్డి తోకల విజయ చామర్తి బ్రహ్మం వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# చైన్ స్నాచర్ ఆటకట్టించిన వరంగల్ కమిషనరేట్ పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్మానుష్య ప్రదేశాల్లో రోడ్లపై ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా వారి మెడల్లో చైన్ స్నాచింగ్లతో పాటు ద్విచక్రవాహన చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి సుమారు 23లక్షల 50వేల రూపాయల విలువ గల 237గ్రాముల బంగారు పుస్తెల తాళ్ళు, గొలుసులు, మూడు ద్విచక్ర వాహనాలు, పదివేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ.. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం, దామెర ప్రాంతానికి చెందిన మంతుర్తి హరీష్(29), ప్రస్తుతం హన్మకొండ రెడ్డి కాలనీలో అద్దె ఇంటిలో నివాసం వుంటున్న నిందితుడు డిగ్రీ వరకు చదువు పూర్తి చేసిన ఓ సిమెంట్ కంపెనీలో క్వాలిటీ టెక్నిషన్గా హైదరాబాద్లో పనిచేసేవాడు ఇదే క్రమములో మొదటగా ఈ ఏడాది ఇదే సిమెంట్ కంపెనీలో ఇంజనీర్గా పనిచేస్తున్న సహోఉద్యోగి ఇంటిలో బంగారు గోలుసు చోరీకి పాల్పడి దానిని స్థానిక మణిప్పురం గోల్డ్ లోన్ కంపెనీలో తాకట్టు పెట్టగా వచ్చిన డబ్బుతో నిందితుడు జల్సాలు చేసేడు. ఈ సంఘటలో నిందితుడుని స్థానిక నెరెడ్మెట్ పోలీసులు ఈ ఏడాది అరెస్టు చేసిన జైలుకు తరలించారు.

బెయిల్పై విడుదలైన్న నిందితుడిలో ఏలాంటి మార్పు రాకపోగా తన జల్సాలకు అవసరమైన డబ్బు తన వద్ద లేకపోవడంతో నిర్మానుష్య ప్రదేశాల్లో ఒంటరిగా రొడ్డుపై వెళ్తున్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్లకు పాల్పడి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేద్దామనుకున్న నిందితుడు ముందుగా చైన్ స్నాచింగ్ చేసేందుకు ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి వెళ్ళి చైన్ స్నాచింగ్లకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం పది చైన్ స్నాచింగ్లు, మూడు ద్విచక్ర



వాహన చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, అలాగే సుబేదారి, కాజీపేట,హసన్పర్తి, కమలాపూర్, కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడగా, హన్మకొండ, హసన్పర్తి, సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిందితుడు మూడు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడటం జరిగింది.

ఈ వరుస చైన్ స్నాచింగ్ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు క్రైమ్స్, హన్మకొండ ఏసిపిల అధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడిని గుర్తించిన పోలీసులు పక్కా సమచారంతో ఈ రోజు ఉదయం పోలీసులు ఉదయం యాదవ్నగర్ క్రాస్ రోడ్డు వద్ద వాహన కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో చోరీ చేసిన బంగారు గోలుసులను విక్రయించేందుకు అనుమానస్పదంగా చోరీ చేసిన ద్విచక్ర వాహనంపై వస్తున్న నిందితుడుని రొడ్డుపై తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి తప్పించుకొని పారిపోతున్న నిందితుడుని పోలీసులు పట్టుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారు గొలుసును గుర్తించిన పోలీసులు నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహన చోరీలను అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో అతను నివాసం వుంటున్న అద్దె ఇంటి నుండి పోలీసులు మిగితా చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడుని పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన క్రైమ్స్ డిసిపి గుణశేకర్, క్రైమ్స్ ఏసిపి సదయ్య, హన్మకొండ ఏసిపి నర్సింహారావు, కెయూసి, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రాఘవేందర్, ఏఏఓ సల్మాన్ పాషా,సిసిఎస్ ఎస్.ఐ లు రాజ్కుమార్, శివకుమార్, హెడ్కానిస్టేబుళ్ళు అంజయ్య,జంపయ్య, కానిస్టేబుళ్ళ మధుకర్, చంద్రశేకర్,రాములు,నగేష్లతో కెయూసి పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మట్టి విగ్రహాలనే పూజిద్దాం

**పర్యావరణాన్ని కాపాడుదాం**

**వరంగల్,అక్షిత బ్యూరో:** వరంగల్,జిల్లా లోని దేశాయిపేట సి కె ఎం గవర్నమెంట్ కళాశాల ఎన్సిసి క్యాడెట్లు నిర్వహించిన పర్యావరణం కోసం గణపతి ప్రకృతి స్నేహిత విగ్రహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాశాల ఎన్సిసి క్యాడెట్లు మట్టి విగ్రహాలతో గణపతిని తయారుచేసి సహజ సిద్ధంగా ప్రకృతిలో దొరికిన వాటితోనే అలంకరించి మరియు వారి యొక్క ప్రసంగాలతో, పాటలతో కళాశాలలో ఉన్నటువంటి వేరొక విద్యార్థిని విద్యార్థులకు మట్టి విగ్రహాలపై అవగాహన పెంచడం జరిగింది

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మనం ఎంతో ఆత్మీయతతో ఉత్సాహంతో గణేశ చతుర్థి పండుగను జరుపుకుంటాము అయితే పండుగతో మట్టి విగ్రహాల స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కృత్రిమ వర్ణాలతో తయారుచేసిన విగ్రహాలు వినియోగించడం వలన పర్యావరణానికి



తీవ్ర హాని కలుగుతోందని ఈ విగ్రహాలు నీటిలో కరిగే లక్షణం లేనందున చెరువులు, నదులు కాలుష్యానికి గురవుతున్నాయని జలజీవులు నష్టపోతున్నాయని నీటి నాణ్యత తగ్గిపోతుందని ఇది మనమందరం ఆలోచించాల్సిన విషయం అని కాబట్టి ఈ సంవత్సరం మనం పర్యావరణ హితమైన గణేష్ విగ్రహాలు ఉపయోగించి ఇవి శుద్ధ మట్టితో తయారై నీటిలో త్వరగా కరిగి ప్రకృతిని హాని కలిగించవు అని చెప్పడం జరిగింది. మన భవిష్యత్తు తరం కోసం పచ్చని భూమి, పరిశుభ్రమైన నీరు, పరిశుభ్రమైన గాలి అవసరం అందుకోసం మనం ఈరోజు మార్పు




తీసుకురావాలి మన భక్తి ప్రకృతిని హాని కలిగించకుండా ఉండాలని ఈ వినాయక చవితి వేడుకను మనం ఆనందంగా పర్యావరణహితంగా జరుపుకుందామని మనం తీసుకునే చిన్న చిన్న మార్పులు భవిష్యత్తులో పెద్ద మార్పులకు దారితీస్తాయని పచ్చటి పండుగ పరిశుభ్రమైన పర్వదినం అని చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఎల్ వి వరప్రసాద్, డాక్టర్ విజయ పాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, లైబ్రరీ అనిల్, ఆయేషా, సూపర్ ఇండెంట్ శ్రీనివాస్ , జ్ఞానేశ్వర్ ,పాష,గెస్ట్ అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# గరిడేపల్లి మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్‌ను రక్షించండి

**బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి ప్రయాణికుల కష్టాలను తీర్చండి.**

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

**గరిడేపల్లి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆర్టీ బస్టాండ్ ముందు ధర్నా**

**అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి వినతిపత్రం సమర్పణ**



గరిడేపల్లి అక్షిత ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి ప్రతి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఉండాలనే లక్ష్యంతో, గరిడేపల్లి మండల కేంద్రంలో కూడా ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారని, కానీ ఆర్టీసీ సంస్థ వారు పట్టించుకోకపోవడం వలన అది నేడు శిథిలావస్థకు చేరిందని,వెంటనే దానిని మరమ్మతులు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుక రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆర్టీసీ అధికారులు కోరారు. ఈరోజు గరిడేపల్లి మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో, నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ధర్నా చేసి అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గరిడేపల్లి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్సులను ఆపటం వలన ట్రాఫిక్ జామ్ అయి ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని, దీని వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.ప్రజలకు ఉపయోగ పడవల్సిన ఆర్టీసీ బస్టాండ్ ను, పడావు పెట్టి,వేరే చోట్ల బస్సులను నిలపడం వలన ప్రజలకు కూడా చాలా ఇబ్బంది అవుతున్నదని, లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను రన్నింగ్ చేయాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మేల్కొని ఆర్టీసీ బస్టాండ్ ను వేరే వాళ్ళు కబ్జా చేయకముందే దానిని ఉపయోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలని,ప్రయాణికులు బయట బస్సులు ఎక్కి దిగటం వలన ఎండ వచ్చిన, వాన వచ్చినా ఇబ్బంది పడుతున్నారని,అదే బస్టాండ్ అయితే ఈ రకమైన ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు.

ఆర్టిసి అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ను ప్రయాణికులకు అనుకూలంగా తీర్చిదిద్ది, బస్టాండ్లోకి బస్సుల రాకపోకలను కొనసాగించకుంటే మునుముందు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బిల్లా కనకయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు,

ప్రతాని సైదులు,పంగ గోవిందు, గోధుమల ఈశ్వర చారి,ముండ్ల కోటయ్య, షేక్ పీర్ సాహెబ్,వేషాల ఆంజనేయులు,ఈదయ్య, నాగాచారి,నందిపాటి కాశయ్య, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పంగా సైదులు, మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు

## సత్తుపల్లిలో ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు



అక్షిత, న్యూస్ సత్తుపల్లి : వ్యాధుల బారినపడి ఆపదలో ఉన్న కడుపేదలైన అభాగ్యులను ఎంతోమంది ని అక్కున చేర్చుకుని ప్రేమను పంచి వారికి సేవలందించిన గొప్ప మానవతా మూర్తి మదర్ థెరిసా అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం రోజు మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలోని మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడు పేదలు ఐనటువంటి వ్యాధిగ్రస్తులను అనాధలను ఎందరినో అక్కున చేర్చుకుని ప్రేమను పంచి వారి జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప మానవతా మూర్తి మదర్ థెరిసా అని కొనియాడారు.అలాంటి గొప్ప మాతృమూర్తి ప్రేమతో చూపిన బాటలో ఆమె స్ఫూర్తితో మనమందరం కలిసి నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు ,నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు , చల్లగుళ్ళ కృష్ణయ్య,వేణు,దొడ్డా శ్రీను,మానుకోట ప్రసాద్,సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు షేక్ నాగుల్ మీరా, షేక్ మౌలాలి (గ్రాండ్ మౌలాలి)ఎండి కమల్ పాషా యండి గఫార్,ఐ.శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కనపర్తి కుమారి, మల్లూరు దిలీప్,మిద్దె రామకృష్ణ,జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది మొక్కుబడి సేవలు



**ప్రజల్లో ఆగ్రహం**

నాగారం అక్షిత న్యూస్ :- వర్షాకాలం రాగానే మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరం, డయేరియా వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ దావఖానకు చెందిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జీఎన్ఎమ్ లు, సూపర్వైజర్లు గ్రామాల్లో తమ విధులను సక్రమంగా నిర్వర్తించాల్సిన బాధ్యత ఉంది. అయితే వాస్తవ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన ఈ సిబ్బంది కేవలం మొక్కుబడిగా గ్రామానికి వచ్చి హాజరు నమోదు చేసి వెళ్లిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి జ్వరం సర్వే చేయడం, మందులు అందించడం, ప్రజలకు అవగాహన కల్పించటం వంటి పనులు చాలావరకు నిర్లక్ష్యానికి గురి అవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు మొరపెట్టుకుం టున్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని, గత్యంతరంలేని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ప్రైవేట్ క్లినిక్ లు లేదా అనధికార మెడికల్ షాప్ లపై ఆధారపడుతున్నారమని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పేదలు ఆర్థికంగా నష్టపోతున్నారని పలువురు అంటున్నారు. ఆశా వర్కర్లు పేరుకే వస్తున్నారు ఏఎన్ఎంలు మందులు ఇచ్చే పరిస్థితిలో లేరని, జీఎన్ఎమ్ లు క్యాంపుల్లో కూడా సరిగా కనిపించడం లేదని, సూపర్వైజర్లు పర్యవేక్షణ పేరుతో ఒక్కసారి వచ్చి వెళ్లిపోతున్నారని గ్రామ పెద్దలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య నిపుణులు చెబుతున్నది ఏమిటంటే గ్రామస్థాయిలో సిబ్బంది నిజాయితీగా పనిచేయకపోతే సీజన్ వ్యాధులు అదుపుతప్పే అవకాశం ఉందని, ప్రజల ప్రాణాలకు సంబంధించి నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, ఆరోగ్య సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం అనే అమూల్యమైన బాధ్యత తను మొక్కుబడిగా కాకుండా సమగ్రంగా నిర్వర్తించేలా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, సంబంధిత అధికారులు కూడా వీరిపై సరైన పర్యవేక్షణ లేదని, ఆఫీసులకే పరిమితమౌతున్నారని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం/అక్షిత బ్యూరో : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని వినాయక చవితి పర్వదినం పర్యావరణహిత పండుగ కావాలని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని నామ పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

## విస్డం పాఠశాలలో మట్టి వినాయకుల పంపిణీ






పర్వతగిరి అక్షిత ప్రతినిధి మండల కేంద్రములోని విస్డం పాఠశాలలో ముందస్తు వినాయక చతుర్థి వేడుకలను విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు 80 మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహనకు, సృజనాత్మకతను పెంపొందించుటకు మరియు సహపాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం కొరకు విద్యార్థుల చేత గణపతి మట్టి విగ్రహాలను తయారు చేపించామని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మట్టి విగ్రహాల యొక్క ప్రాముఖ్యతను తెలిపి, పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలను ఉపయోగించేలా చేయాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కాలుష్యం పెరిగి, హాని కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నువ్వే నీ బలం.. బలహీనత




**సూర్యాపేట టౌన్, ఆగస్టు 27, అక్షిత న్యూస్:** సమాజాన్ని అవగాహన చేసుకుంటూ, ప్రేరేపిత లక్ష్యాల వైపు వెళ్లే విధంగా నిన్ను నువ్వు తీర్చిదిద్దుకోవాలని ప్రముఖ వక్త వేణుగోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏవిఎం (ఆనంద విద్యా మందిర్) పాఠశాల ప్రిన్సిపాల్ ఫాతిమా ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని, ఆ లక్ష్యం సాధించేందుకు శ్రమించాలన్నారు. మనకు ముందు తరాలు సాధించిన విజయాలు, ఘనతను తెలుసుకునేందుకు వారి జీవిత చరిత్ర కు సంబంధించిన పుస్తకాలు పఠనం చెయ్యాలన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, నీవు పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తెచ్చిపెట్టే చదువుకోవాలన్నారు. లక్ష్యం చేరుకోవాలనే తపనలో ఒత్తిడికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు.

## పెంచికల్ దిన్నె ఊర చెరువు యందు చేపల దొంగల బారి నుండి కాపాడండి.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె సొసైటీ సభ్యులం గత నలభై ఏండ్ల నుండి కాంట్రాక్ట్ ల చెరలో బలైనామని, ఈ సంవత్సరం సభ్యులమే చేప పిల్లలను పోసి, పెంచుతు న్నామని,ఇట్టి చేపలను దొంగలు విపరీతంగా దొంగిలించి,నష్ట పెట్టుతున్నారని పేద మత్స్య కారులమైన మా పట్ల సంబంధిత శాఖాధికారులు తగు రక్షణ నిమిత్తం ప్రభుత్వానికి తెలియజేయాలని,సొసైటీ సభ్యులు విన్నవించారు. ఈ సమావేశంలో ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ మట్టయ్య,సిరికొండ నాగయ్య,యామగాని లచ్చయ్య,సిద్ధపంగు సోమయ్య,రాచూరి సురేష్,యామగాని రాంబాబు,వలదాసు వేణు,వలదాసు రాంబాబు,కుక్కడపు ఉసేన్,చిలకరాజు జాన్,యామగాని వెంకట రమణ, యడవెల్లి శ్రీను,యడవెల్లి చంద్రయ్య,సిరికొండ మధు, కొత్త నాగయ్య,యామగాని సతీష్, ఇంజమూరి శ్రవణ్, వగ్గు సైదులు, సిరికొండ భిక్షం, సిరికొండ నాగేశ్వరరావు,యామగాని నరేష్,యామగాని సతీష్ తదితరులు హాజరయ్యారు.

## మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు.అందులో భాగంగా వినాయకుని ప్రతిష్ఠించి చక్కగా పూజలు చేసి వినాయకుని కథను చెప్పుకొని దానితోపాటు పిల్లలందరికీ వినాయకుడు పండగ విశిష్టతని తెలియజేస్తూ ఆది పూజల అందుకునే వినాయకునికి జై కొడుతూ చక్కగా పండ్లు ప్రసాదాలు దేవునికి నివేదించి విఘ్నాలు రాకుండా చక్కగా కాపాడమని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపేట శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ ప్రిన్సిపల్ నీరజ పిపిటి కోఆర్డినేటర్ గౌతమి పిపిటి ఇంచార్జి గీత ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరూ చక్కగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం సున్న..



**నంగునూరు అక్షిత ప్రతినిధి:** గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారము ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చెయ్యాలని బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సూచన మేరకు నంగునూర్ మండల ఎం ఆర్ ఓ కు బీజేపీ మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీల అమలు చేయాలని స్థానిక సమస్యల విషయమై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గత 10 రోజులుగా మండలంలోని అన్ని గ్రామాలల్లో స్థానిక సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకోన్నము గ్రామాల నుండి మొదలుకొని మండల కేంద్రాలు అలాగే జిల్లా కేంద్రాల వరకు అంతటా పారిశుధ్య సమస్య, అంటువ్యాధులు మండలంలో చాలా రోడ్లల్లో గుంతలు, పాఠశాలలకు సంబంధించి గురుకులాలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయనీ,కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శౌచాలయలు లేక విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల, కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్ టి సి బస్సు చాలా గ్రామాల్లో అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారనీ కావున సాధ్యమైనన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నరు. ప్రతి రైతుకి రెండు లక్షల రుణమాఫీ అయ్యేలా చూడాలని యూరియా కొరత సమస్యను తొందరగా పరిష్కరించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని,ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మండలంలో అధికారపార్టీ వాళ్ళకే అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని తెలియజేశారు. ఆరు గ్యారంటీల హామీని అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసారు... ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి సతీష్ , రత్నాకర్ రెడ్డి,సతీష్ గౌడ్ కిషోర్,నరేష్,రాజినికర్ రెడ్డి,కృష్ణ,శ్రీనివాస్ గౌడ్, యాదగిరి,గంధం పరమేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతాలు మర్చిపోయిన కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై..



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నంగునూరు మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వారి వర్గం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా వేదికకు ప్రకటించారు. శివ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలగా పని చేసాను,కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడ్డ తర్వాత ఎవరెవరో పార్టీలోకి వచ్చి నిజమైన కార్యకర్తల కష్టాన్ని దోచుకొని పదవులను పొందుతున్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో కూడా మాకు ఎలాంటి అవకాశాలు ఇవ్వమని చెప్తున్నారు.ప్రజలకు రావాల్సిన సంక్షేమ పథకాల విషయంలో నియంతగా వ్యవహరిస్తూ అర్హులైన వారికీ దక్కనివ్వడం లేదు అని తీవ్ర విమర్శలు చేసారు. భూములు కబ్జాకు గురి అవుతున్న కానీ వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఇలాంటి దూరాగ్ధలు చూస్తూ పార్టీలో కొనసాగాలని లేదు అని స్పష్టం చేసారు. ఎదురించి బాధితులకు న్యాయము చేద్దాం అంటే కోవర్ట్ అని ముద్ర వేస్తూ అధికారులకు ఫోన్ చేసి వారి వర్గానికి పని చేయకండి అని చెప్పడం మంచిని కోరే చక్రధర్ గౌడ్ పై కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తునని ఒక రాజకీయ నాయకులు మాట్లేడే బాషా అదేనాఆడవాళ్ళను గౌరవించడం అనేది కాంగ్రెస్ పార్టీ మొదటి సిద్ధాంతము అని తెలియకపోవడం దురదృష్టకారం అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నాము అన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

**పర్యావరణాన్ని రక్షించుకుందాం వరంగల్ సీపీ**






**వరంగల్, అక్షిత బ్యూరో:** పర్యావరణ పరిరక్షణ కోసం పూజించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో చేసిన గణపతి విగ్రహాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ రసాయనలతోని తయారుచేసిన గణేష్ విగ్రహాల ద్వారా వాతావరణం కాలుష్యం అవడంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని. రాబోవు తరాల వారికి స్వచ్ఛమైన వాతావరణ అందించేందుకుగాను మనవ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు చేద్దామని తెలపడంతో పాటు పోలీస్ కమిషనర్ సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు తో పాటు ఏసీపీలు జితేందర్ రెడ్డి, వెంకటేష్, నాగయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్ ,శ్రీధర్ ,స్పర్జన్ రాజు ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పరిపాలన విభాగం సిబ్బంది ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.